


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్లగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.LL.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 29-09-2022 సంపుటి : 04 సంచిక : 37 పేజీలు : 4 వెల : రూ 3-00


## నూతన పరకామణి భవనాన్ని ప్రారంభించిన సీఎం జగన్



తిరుమల: తిరుమల శ్రీవారిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం ఉదయం దర్శించుకున్నారు. ఆలయం వద్ద ఆయనకు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈఓ ధర్మారెడ్డి స్వాగతం పలికారు.సీఎం వెంట మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కొట్టు సత్యనారాయణ, నారాయణ స్వామి, ఆర్కే రోజా, ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యేలు కరుణాకర్ రెడ్డి, బియ్యపు మధుసూదన్ రెడ్డి ఉన్నారు.రంగనాయకుల మండపంలో సీఎంకు అర్చకులు వేదాశీర్వచనం ఇచ్చారు. అనంతరం నూతన పరకామణి భవనం ప్రారంభోత్సవం చేశారు. ఆ తర్వాత నూతన అతిథి గృహాన్ని సీఎం ప్రారంభించారు. రూ.22 కోట్లతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నూతన పరకామణి భవనం నిర్మించారు. భక్తుల మధ్య శ్రీవారి కానుకలు లెక్కించేలా టీటీడీ చర్యలు చేపట్టింది.అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సీఎం వైఎస్ జగన్.. రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రతిఏటా నిర్వహించే శ్రీవారి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించటం ఆనవాయితీ. అందులో భాగంగా ధ్వజారోహణతో మంగళవారం ప్రారంభమైన బ్రహ్మోత్సవాల తొలి రోజున ఆయన తిరునామం పెట్టుకుని.. పంచెకట్టు, కండువాతో శ్రీవారికి పట్టు వస్త్రాలను తీసుకొచ్చారు. సీఎం హోదాలో వైఎస్ జగన్ ఇలా శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం ఇది నాలుగవసారి.

## టీటీడీ డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించిన ఏపీ సీఎం



తిరుమల : శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో భాగంగా తిరుమలకు వచ్చిన ఏపీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి టీటీడీ ముద్రించిన 2023వ సంవత్సరం డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు. 12 పేజీల క్యాలెండర్లు 13 లక్షలు, 6 పేజీల క్యాలెండర్లు 50 వేలు, పెద్ద డైరీలు 8 లక్షలు, చిన్నడైరీలు 1.50 లక్షలు, టేబుల్ టాప్ క్యాలెండర్లు 2.50 లక్షలు ముద్రించినట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు .శ్రీవారి పెద్ద క్యాలెండర్లు 3.5 లక్షలు, శ్రీ పద్మావతి అమ్మవారి పెద్ద క్యాలెండర్లు 10 వేలు, శ్రీవారు, శ్రీపద్మావతి అమ్మవారి క్యాలెండర్లు 4 లక్షలు, తెలుగు పంచాంగం క్యాలెండర్లు 2.50 లక్షల కాపీలను టీటీడీ ముద్రించిం ది. క్యాలెండర్లు, డైరీలు తిరుమల, తిరుపతిలోని టీటీడీ పుస్తక విక్రయశాలల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇతర ప్రాంతాల్లోని టీటీడీ సమాచార కేంద్రాల్లో త్వరలో అందుబాటులో ఉంచుతామని ప్రకటించారు.

## ఆ పిటిషన్లపై అక్టోబర్ 12న వాదనలు విననున్న సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: నోట్ల రద్దు రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై సుప్రీంకోర్టు అక్టోబర్ 16న వాదనలు విననున్నది. జస్టిస్ అబ్దుల్ నజీర్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం పిటిషన్‌లపై విచారణ జరుపనున్నది. ముందుగా తెలిసిన సమాచారం ప్రకారం ఇవాళే (సెప్టెంబర్ 28న) నోట్స్ బ్యాన్ పిటిషన్‌లపై సర్వోన్నత న్యాయస్థానం వాదనలు వినాల్సి ఉంది. కానీ, కొన్ని న్యాయపరమైన కారణాలవల్ల విచారణ తేదీ అక్టోబర్ 12కు మారింది.ప్రధాని నరేంద్రమోదీ 2016 సెప్టెంబర్ 8న పాత రూ.500, 1000 నోట్లను రద్దు చేశారు. రూ.500 నోటుకు బదులుగా కొత్త నోటును తీసుకురాగా, పాత రూ.1000 నోటును పూర్తిగా రద్దుచేశారు. దాని స్థానంలో రూ.2000 నోటును తీసుకొచ్చారు. అయితే ఈ నోట్ల రద్దు కారణంగా జనం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నగదు కోసం నిత్యం బ్యాంకుల ముందు బారులు తీరాల్సి వచ్చింది. ఇంత జరిగినా ఆ నోట్ల బ్యాన్ వల్ల ప్రభుత్వానికి, ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు.అందుకే నోట్ల రద్దుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ప్రభుత్వ తీరుపై ప్రజలు దుమ్మెత్తి పోశారు. ఈ క్రమంలోనే నోట్ల రద్దును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్‌లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్‌లపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. తదుపరి దర్యాప్తును రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీచేస్తున్నట్లు 2016, డిసెంబర్ 16న ప్రకటించింది. కానీ, ఈ కేసుకు సంబంధించి పూర్తిస్థాయిలో రాజ్యాంగ ధర్మాసనం ఇప్పటికీ ఏర్పాటు కాలేదు.

## అందుకే సాధ్యమైంది.. వరుసగా మూడోసారి నంబర్‌వన్: సీఎం జగన్





నంద్యాల జిల్లా: రాష్ట్రంలోపరిశ్రమలకు అన్ని విధాలా ప్రభుత్వ సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.పారిశ్రామిక వృద్ధికి ప్రభుత్వం చేయూతనిస్తోందన్నారు. ఒక ఇండస్ట్రీ రావడం వల్ల ఎంతో మంచి జరుగుతుందన్నారు. స్థానికులకు ఉద్యోగావకాశాలు పెరిగాయన్నారు. కొలిమిగుండ్లలో బుధవారం.. రామ్‌కో సిమెంట్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ సభలో సీఎం ప్రసంగిస్తూ రామ్‌కో పరిశ్రమతో 1000 మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఏపీనే ఉదాహరణ అని అన్నారు."కర్నూలు జిల్లాలో గ్రీన్ కో ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేశాం. రైతులకు మంచి జరగడంతో పాటు ఉద్యోగావకాశాలు రావాలి. రానున్న 4 ఏళ్లలో 20వేల ఉద్యోగాలు వస్తాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ వరుసగా 3వ సారి ఫస్ట్ ప్లేస్‌లో నిలిచింది. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతోనే ఇది సాధ్యమైంది. మాది ఇండస్ట్రీస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం" అని సీఎం జగన్ అన్నారు.ఈ సారి పారిశ్రామిక వేత్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ర్యాంకులిచ్చారు. సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటుకు రైతులు ముందుకొస్తే ఎకరాకు ఏడాదికి రూ.30 వేలు లీజు చెల్లిస్తాం. మూడేళ్లకోసారి 5 శాతం లీజు పెంచుతాం. కనీసం 2 వేల ఎకరాలు ఒక క్లస్టర్‌గా ఉండాలి. గ్రోత్ రేటులో దేశంలో ఏపీ నంబర్‌వన్‌గా ఉంది.రాబోయే రోజుల్లో ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని సీఎం పేర్కొన్నారు.

## ఉత్తరాంధ్రకు ఏం చేశారో చర్చకు వస్తారా..? చంద్రబాబుకు తమ్మినేని సవాల్



శ్రీకాకుళం జిల్లా : తనను గుడ్డిగా విమర్శిస్తున్నవారికి అభివృద్ధి కనిపించదని ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఉత్తరాంధ్రలో ఏం అభివృద్ధి చేశారో చర్చకు వస్తారా అని టీడీపీ నేతలకు ఆయన సవాల్ విసిరారు. చర్చకు పానకంలో పుడక వంటి అచ్చెన్నాయుడు కాకుండా నేరుగా చంద్రబాబు వస్తే బాగుంటుందన్నారు. శ్రీకాకుళం పర్యటనలో ఉన్న స్పీకర్.. బుధవారం మీడియా తనను కలిసినప్పుడు ఈ విధంగా వ్యాఖ్యానించారు.తెలుగుదేశం పార్టీ హయాంలో ఉత్తరాంధ్ర మరింత వెనకబడిపోయిందని తమ్మినేని సీతారాం అభిప్రాయపడ్డారు. ఇప్పుడు సీఎం జగన్ ఈ జిల్లాలపై ప్రత్యేక దృష్టిపెట్టారని, ఇప్పటికే ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు కేటాయించారని తెలిపారు. తమను ప్రతిపక్ష నేతలు విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని, వీరికి తాము చేస్తున్న అభివృద్ధి కనిపించదన్నారు. ఉత్తరాంధ్రలో అభివృద్ధిపై చర్చించేందుకు రావాలని ఆయన టీడీపీ నేతలకు సవాల్ విసిరారు. అయితే, అచ్చెన్నాయుడు వంటి పానకంలో పుడకలు కాకుండా డైరెక్ట్‌గా చంద్రబాబు చర్చకు రావాలని సూచించారు.రానున్న ఎన్నికల్లో ఎవరు దద్దమ్మలో ప్రజలు తేలుస్తారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మొన్నటి ఎన్నికల్లో స్పష్టమైన తీర్పునిచ్చారని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మరోసారి సరైన తీర్పునిస్తారని తాను భావిస్తున్నట్లు చెప్పారు. ఎవరు ఎలాంటి వారో, ఎవరు అవినీతి గడ్డి తిన్నారో ప్రజలకు బాగా తెలుసునన్నారు.

## రాజస్థాన్ రగడ

### సోనియా గాంధీతో భేటీ కానున్న అశోక్ గెహ్లాట్



న్యూఢిల్లీ : రాజస్థాన్‌లో నెలకొన్న పొలిటికల్ హైడ్రామా నేపథ్యంలో ఆ రాష్ట్ర సీఎం అశోక్ గెహ్లాట్ కాంగ్రెస్ చీఫ్ సోనియా గాంధీతో బుధవారం ఢిల్లీలో సమావేశం కానున్నారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ముందుగా అనుకున్న విధంగా గెహ్లాట్ నామినేషన్ దాఖలు చేయడంపై స్పష్టత కొరవడిన క్రమంలో పార్టీ అధినేత్రి సోనియా గాంధీతో ఆయన భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. గెహ్లాట్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేపడితే తదుపరి రాజస్థాన్ సీఎంగా సచిన్ పైలట్‌ను ఎంపిక చేసే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ ఆదివారం రాత్రి 80 మందికి పైగా గెహ్లాట్ వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు స్పీకర్ సీపీ జోషీకి రాజీనామా లేఖలు అందచేయడం కాంగ్రెస్‌లో కలకలం రేపింది.సీఎంగా గెహ్లాట్ సూచించిన వ్యక్తినే ఎంపిక చేయాలని, 2020 జూన్‌లో ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రయత్నం జరిగిన సమయంలో పార్టీకి అండగా నిలిచిన 102 మంది ఎమ్మెల్యేల్లో ఒకరిని సీఎంగా ప్రతిపాదించాలని వారు హైకమాండ్‌కు షరతులు విధించారు. రాజస్థాన్‌లో రాజకీయ పరిణామాలను చక్కదిద్దేందుకు, గెహ్లాట్, పైలట్ వర్గాల మధ్య సయోధ్య కుదిర్చేందుకు పార్టీ పరిశీలకులుగా మల్లికార్జున్ ఖర్గే, అజయ్ మాకెన్‌లను కాంగ్రెస్ నియమించింది.వారిద్దరూ పార్టీ వ్యవహారాలపై ఇప్పటికే సోనియా గాంధీకి లిఖితపూర్వక నివేదిక అందించగా మరోవైపు మధ్యప్రదేశ్ మాజీ సీఎం, సీనియర్ నేత కమల్ నాథ్‌కు సైతం రాజస్థాన్ పరిణామాలను చక్కదిద్దే బాధ్యతను పార్టీ అప్పగించింది. ఈ పరిణామాల నేపథ్యంలో అశోక్ గెహ్లాట్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీతో సమావేశం కానుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇక రాజస్థాన్ రగడలో గెహ్లాట్ తప్పేమీ లేదని, సీఎల్పీ సమాంతర భేటీకి పిలుపు ఇచ్చిన ముగ్గురు నేతలపై క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని పార్టీ నిర్ణయించింది.


## విశాఖకు రైల్వే జోన్ రాకుంటే.. రాజీనామా చేస్తా



విశాఖపట్టణం, సెప్టెంబర్ 28,ఏపీలో విశాఖ రైల్వే జోన్‌పై సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. అయితే దీనిపై ప్రతి పక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి రైల్వే జోన్ అంశం పై కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ రాకపోతే రాజీనామా చేస్తానని ఆయన సవాల్ చేశారు. అంతేకాకుండా.. రైల్వే జోన్ రావటం లేదనే వార్తలు అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. విశాఖ రైల్వే జోన్ రాష్ట్ర విభజన చట్టంలో ఉన్న హామీ అని, అప్పటి ప్రధానమంత్రి కూడా రాజ్యసభలో ఈ అంశాన్ని స్పష్టం చేశారని ఆయన వ్యాఖ్యానించారు. ఎంపీ బృందంతో వెళ్ళి కలిసినప్పుడు స్వయంగా రైల్వే శాఖ మంత్రి హామీ ఇచ్చారని, చివరి దశలో ఉంది? త్వరలో విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తాం అని హామీ ఇచ్చారన్నారు.నిన్నటి సమావేశంలో అసలు రైల్వే జోన్ కు సంబంధించిన ప్రస్తావనే రాలేదని, కేవలం రైల్వే లైన్ పై మాత్రమే జరిగిందని ఆయన వెల్లడించారు. కొవ్వూరు మీదుగా తెలంగాణ ప్రాంతాలతో కనెక్ట్ చేయాలనే ప్రతిపాదన పై చర్చ జరుగలేదని, విభజన చట్టంలోనే ఈ ప్రతిపాదన ఉందన్నారు. విభజన చట్టంలో ఉన్నందున మొత్తం ఖర్చు కేంద్రమే భరించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోందని, రైల్వే లైన్ కోసం రాష్ట్ర వాటా ఇవ్వాలని కేంద్రం అడుగుతోందని, దీని పైనే నిన్న చర్చ జరిగిందని విజయసాయిరెడ్డి వివరించారు.

## ఇంద్రకీలాద్రిపై పంచముఖాలతో గాయత్రీదేవిగా దర్శనం

అమరావతి : విజయవాడలో ఇంద్రకీలాద్రిపై దేవి శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మూడోరోజు దుర్గమ్మ గాయత్రీదేవి అలంకారంలో పంచముఖాలతో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారి సుందరంగా అలంకరించి పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఆంధ్రప్రదేశ్ నుంచే కాకుండా తెలంగాణ, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి భక్తులు విజయవాడకు చేరుకున్నారు.



# సంపాదకీయం

గురువారం 29-09-2022

## రాజస్థాన్ చేజారిపోతుందా...

ఓవైపు చాన్నాళ్ళ తర్వాత జాతీయ అధ్యక్ష బాధ్యతల కోసం ఎన్నికలు జరుగుతున్న తరుణంలో రాజస్థాన్ లో ఏర్పడిన సంక్షోభం కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా కు తలనొప్పిగా మారింది. ఓరకంగా చెప్పాలంటే గతంలో జరిగినటువంటి తప్పిదాన్నే పునరావృతం చేయడం వల్ల ఈసారి కొత్త సంక్షోభం తలెత్తిందని చెప్పక తప్పదు. వద్దు మొర్రో అంటుంటే నువ్వే బరిలో వుండాలంటూ అశోక్ గెహ్లాట్ ని అధ్యక్ష ఎన్నికల బరిలోకి దింపిన సోనియా ఇపుడు తాను తప్పు చేశానేమో అన్న మీమాంసలో పడి వుంటారు. సోనియాకు చెప్పలేక కనీసం రాహుల్ గాంధీ నైనా ప్రసన్న చేసుకుందామని కేరళ వెళితే ఆయన గెహ్లాట్ నెత్తిన మరో పిడుగు వేశారు. అధ్యక్ష ఎన్నికల బరిలో వుండాలని ఖరాఖండిగా చెప్పిన రాహుల్.. రాజస్థాన్ సీఎంగా సచిన్ పైలట్ కు ఛాన్స్ ఇవ్వాలని కూడా ఒత్తిడి చేశారు. కొచ్చిలో రాహుల్‌ని కలిసిన తర్వాత గెహ్లాట్ చేసిన వ్యాఖ్యలు అక్షరాలా జైపూర్ వేదికగా సత్యమయ్యాయి. కాంగ్రెస్ శాసనసభా పక్షం భేటీలో ఏం జరుగుతుందో చూడండి అంటూ కొచ్చిలో గెహ్లాట్ కామెంటారు. దాని పరమార్థం ఏంటో సెప్టెంబర్ 25 జైపూర్ జరిగిన పరిణామాల చాటి చెప్పాయి. 108 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలుండగా వారిలో ఏకంగా 92 మంది సచిన్ పైలట్‌కు వ్యతిరేకంగా గళమెత్తేలా వ్యూహం పన్నారు.. అక్షరాలా దాన్ని అమలయ్యేలా చూసుకున్నారు అశోక్ గెహ్లాట్. పైకి తన ప్రమేయం లేదంటున్నా రాజస్థాన్ కాంగ్రెస్ సంక్షోభం వెనుక అశోక్ గెహ్లాట్ వ్యూహముందన్నది ఏ మాత్రం రాజకీయ పరిజ్ఞానం వున్న వారికైనా బోధపడుతుంది. స్పీకర్‌ని కలిసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బుజ్జగించేందుకు ఢిల్లీ నుంచి వెళ్ళిన అజయ్ మాకెన్ లాంటి వారు ఏమీ చేయలేక తిరుగు ప్రయాణం అయ్యారు. అయితే, జరిగిన పరిణామాల నేపథ్యంలో సోనియాకు గెహ్లాట్ మీద ఆగ్రహం పుట్టిందని కొన్ని పత్రికలు రాశాయి. ఆమె సీరియస్ అవడమే కాక.. అధ్యక్ష బరి నుంచి గెహ్లాట్‌ను తప్పించి.. మరొక వీర విధేయుడిని ఎంపిక చేయాలని కూడా సోనియా భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ రేసులో ఇపుడు కర్నాటకకు చెందిన మల్లికార్జున ఖర్గే పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అధ్యక్ష బరి నుంచి గెహ్లాట్‌ను తప్పించాలన్న నిర్ణయం సోనియా ఆయన మీద ఆగ్రహంతో తీసుకున్నా అది ఆయన నెత్తిన పాలు పోసినట్లే. ఎందుకంటే ఆయనకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష స్థానం కంటే రాజస్థాన్ సీఎంగా కొనసాగడమే కావాలి. అందుకు ఆయన తగిన వ్యూహాన్ని ఎంచుకున్నారు దాదాపు సక్సెస్సయ్యారు కూడా. 2023లో రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికలు జరగబోతున్నాయి. తన అధ్వర్యంలోనే రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలు ఎదుర్కోవాలని గెహ్లాట్ భావిస్తున్నారు. అందుకు అనుగుణంగానే తాజా పరిణామాలు చోటుచేసుకున్నాయని అనుకోవాల్సి వుంది.అయితే ఇక్కడ ఇదంతా ఎందుకు జరిగింది అన్న చర్చ కూడా ముఖ్యమే. ఆర్నెల్ల క్రితం జరిగిన పంజాబ్ ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయం నుంచి కాంగ్రెస్ అధిష్టానం గుణపాఠం నేర్చుకోలేదు అనడానికి తాజా చర్యలే నిదర్శనం. పంజాబ్ అసెంబ్లీ కి మరో ఆర్నెల్లలో ఎన్నికలు జరుగుతాయని అనుకుంటున్న తరుణంలో అక్కడ ముఖ్యమంత్రిని మార్చింది కాంగ్రెస్ అధిష్టానం. కెప్టెన్ అమరీందర్ సింగ్ ను తప్పించింది. దళితుల ఓట్లు రాలతాయని భావించి చరణ్‌జీత్ సింగ్ చన్నీ కి సీఎం బాధ్యతలు కట్టబెట్టారు. అంతకు ముందు అమరీందర్ సింగ్ వద్దు మొర్రో అంటున్నా వినకుండా పంజాబ్ పీసీసీ బాధ్యతలను బీజేపీ నుంచి వచ్చిన నవ్‌జోత్ సింగ్ సిద్దూ కు అప్పగించారు. సిద్దూ నియామకంతోనే కినుక వహించిన అమరీందర్ సింగ్‌ను సరిగ్గా ఎన్నికల ముందు సీఎం సీటు నుంచి కూడా తప్పించారు. ఈ ప్రయోగం వికటించడంతో పంజాబ్‌లో కాంగ్రెస్ అధికారం కోల్పోయింది. అంతకు ముందు మధ్యప్రదేశ్ లోను జ్యోతిరాదిత్య సింధియాను కాదని సీనియర్ పేరిట కమల్‌నాథ్‌కు సీఎం సీటిచ్చారు. కొన్నాళ్ళు ఓపికగా వున్న జ్యోతిరాదిత్య చివరికి బీజేపీ ఆకర్షకు పడిపోయారు. 28 మంది ఎమ్మెల్యేలను తీసుకుని ఆయన కాషాయ జెండా నీడలో చేరారు. తన వర్గం ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి.. తిరిగి బీజేపీ తరపున గెలిపించుకున్నారు. కేంద్ర మంత్రి పదవిని కొట్టేశారు. ఇలాంటి ఉదంతాలను చూసిన తర్వాత కూడా కాంగ్రెస్ అధిష్టానం సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం ఆశ్చర్యంగా వుందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. నిజానికి నాలుగేళ్ళ క్రితం జరిగిన రాజస్థాన్ ఎన్నికల తర్వాత తననే సీఎం చేస్తారని సచిన్ పైలట్ భావించారు. ఆయనకు రాహుల్ గాంధీ అండదండలుండడంతో పైలెటే సీఎం అన్న వార్తలు పెద్దఎత్తున వచ్చాయి. కానీ సోనియా తనదైన శైలిలో సీనియారిటీ పేరిట అశోక్ గెహ్లాట్‌కు అవకాశమిచ్చింది. సీఎం సీటు చేజారడంతో కినుక వహించిన సచిన్ పైలట్ డిప్యూటీ సీఎం పదవితో సంతృప్తి పడాల్సి వచ్చింది. అయితే ఆ సీటులోను సచిన్‌ను సరిగ్గా నెగలనీయకుండా చక్రం తిప్పారు గెహ్లాట్. ఏడాదిన్నర క్రితం తన వర్గానికి చెందిన ఎమ్మెల్యేలతో బీజేపీలో చేరిపోయేందుకు సచిన్ ప్రయత్నించారు. కానీ రాహుల్ బుజ్జగింపుతో ఆగిపోయారు. తాజా పరిణామాల నేపథ్యంలో తనకు సీఎం సీటు కన్‌ఫర్మ్ అని సచిన్ పైలట్ భావించారు. కానీ గెహ్లాట్ రాజకీయ వ్యూహం ముందు పైలట్ తేలిపోయాడు.కీలకమైన సందర్భాలలో తీసుకున్న రాంగ్ డెసిషన్స్ పార్టీకి చేదు అనుభవాలుగా పరిణమిస్తున్నాయని తెలిసినా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మారడం లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అందుకు అసోం విషయంలో సోనియా తీసుకున్న నిర్ణయాన్ని ఉటంకిస్తున్నారు. అసోం కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్‌గా వున్న హేమంత బిశ్వ శర్మ ను కాదని సీనియర్ అంటూ తరుణ్ గొగోయ్‌కు బాధ్యతలిచ్చారు. దాంతో హేమంత బీజేపీలో చేరిపోయారు. ఇపుడు సీఎం అయ్యారు. సీఎం అవడమే కాకుండా ఈశాన్య రాష్ట్రాలలో బీజేపీ విస్తరించడంలో కీలక భూమిక పోషించారు. రాజస్థాన్‌లోను 2018 ఎన్నికల్లో విజయపథాన నడిపిన పీసీసీ అధ్యక్షుడు సచిన్ పైలట్‌ని కాదని పరిపాలనా అనుభవం పేరిట అంతకు ముందు అయిదేళ్ళుగా ఇంటికే పరిమితమైన గెహ్లాట్ సీఎం సీటునిచ్చారు సోనియా గాంధీ. పీసీసీ అధ్యక్షుడిగా వున్న సచిన్ పైలట్‌నే సీఎం చేయాలని రాహుల్ గాంధీ యత్నించినా సోనియా మాటే నెగ్గుబాటైంది. తన రాజకీయ అనుభవాన్ని గెహ్లాట్ పరిపాలనలో ఏ మేరకు చూపించారో పక్కన పెడితే తనకు ఎప్పటికైనా ప్రత్యర్థిగా మారతారన్న భయంతో సచిన్ పైలట్‌ను మాత్రం ఐడియల్‌గా వుండిపోయేలా చేయడంలో మాత్రం సక్సెస్సయ్యారు. ఇపుడు తనకు సీఎం సీటు దక్కకపోతే సచిన్ పైలట్ అయితే బీజేపీ వైపు చూడడమో లేక వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సైలెంట్‌గా వుండిపోవడమో చేయవచ్చు. ఇందులో ఏది జరిగినా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. మరోవైపు చత్తీస్‌గఢ్ లోను అసమ్మతి రగులుకునే సంకేతాలు కనిపిస్తున్నాయి. 2018 ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత పీసీసీ అధ్యక్షునిగా వున్న భూపేష్ భఘేల్ ని సీఎం చేశారు. అయితే రాష్ట్రంలో బలమైన నేతగా ఎదిగిన టీఎస్ సింగ్ దేవ్ అప్పట్లో సీఎం సీటు కోసం యధాశక్తి ప్రయత్నం చేశారు. అయితే వీరిద్దరి మధ్య అధిష్టానం సయోధ్య కుదిర్చింది. చెరో రెండున్నరేళ్ళు సీఎంగా వుండేలా 2018లో ఒప్పందం కుదిరింది. ప్రస్తుతం నాలుగేళ్ళు పూర్తి అవుతున్నా భఘేల్ తాను తప్పుకుని సింగ్‌దేవ్‌కు బాధ్యతలు అప్పగించలేదు.

# ఉపాధి హామీ పథకంలో గ్రేడింగ్స్

రాజమండ్రి, సెప్టెంబర్ 28,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామీణాభివృద్ధి శాఖ నూతన సంస్కరణకు నాంది పలికింది. ఇప్పటి వరకు కూలీల హాజరు, పనుల కల్పన, మేట్లుగా స్త్రీలను నియమించడం వంటి వాటికి ప్రాధాన్యం ఇచ్చింది. తాజాగా అధికారుల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించే దిశగా చర్యలకు ఉపక్రమిస్తూ.. ఉత్తమ పనితీరు కనబర్చిన వారికి అవార్డులతో సత్కరించేందుకు సన్నద్ధం అవుతోంది. ఇందులో భాగంగా ఇకపై విద్యార్థుల తరహా గ్రేడింగ్ విధానాన్ని అమల్లోకి తీసుకురానుంది. ప్రాజెక్టు డైరెక్టర్ నుంచి ఫీల్డ్ అసిస్టెంట్ వరకు అందరికీ వీటి పరిధిలోకి తీసుకువచ్చింది మార్కుల ఆధారంగా వారి ప్రతిభను గుర్తించనుంది. ఈ మేరకు గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కోన శశిధర్ ఇటీవల మార్గదర్శకాలు వెలువరించారు.తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా 18 మండలాలు ఉండగా 286 పంచాయతీల పరిధిలో ఉపాధి పనులు చేపడుతున్నారు. 2.96 లక్షల ఉపాధి హామీ జాబ్‌కార్డులు ఉండగా.. 5,27,000 మంది పనులను వినియోగించుకుంటున్నారు. ఈ ఏడాది రూ.26 లక్షల పనిదినాలు లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. రూ.94 కోట్లు వేతనాలు, సామగ్రికి వెచ్చించేందుకు ప్రణాళికలు రూపొందించారు. కూలీలకు పనులు కల్పించడం, పర్యవేక్షణకు జిల్లాలో ప్రాజెక్టు డైరెక్టర్, 10 మంది ఏపీవోలు, 262 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు విధులు నిర్వర్తిస్తున్నారు. వీటిలో కొందరు నిబద్ధతతో పనిచేస్తున్నా.. కొందరు తూతూ మంత్రంగా కానిచ్చేస్తున్నారు. మరి కొందరైతే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వీరిలో బాధ్యతను పెంపొందించేందుకు మార్కుల విధానాన్ని తెరపైకి తీసుకువచ్చారు. మార్కుల ఆధారంగా గ్రేడ్‌లు కేటాయిస్తారు. ఉద్యోగుల కేడర్ వారీగా పనితీరు, వివిధ అంశాల్లో సాధించిన ప్రగతికి 100 మార్కులు కేటాయించారు. మార్కులను బట్టి ఎక్సలెంటు(ఏ?గ్రేడ్), గుడ్(బీగ్రేడ్) ఫెయిర్ (ఎఫ్ఏఐఆర్?సీగ్రేడ్ ), తక్కువ (డీ?గ్రేడ్)లో ఉన్న వారు పనితీరును మెరుగుపరుచుకునేందుకు రెండు నెలల అవకావం ఇస్తారు. మార్పు లేకపోతో క్రమశిక్షణ చర్యలకు ఉపక్రమిస్తారు. సీ?గ్రేడ్‌లో ఉన్న వారు బీగ్రేడ్‌లో రాణించే విధంగా ప్రోత్సహిస్తారు.

90 ఆపైన మార్కులు సాధించిన ఎక్కలెంటుగా గుర్తింపు పొందిన వారిని రాష్ట్ర స్థాయి అవార్డులకు గ్రామీణాభివృద్ధి శాఖ నామినేట్ చేస్తుంది.

పనుల్లో ఉత్తమ పురోగతి సాధించిన వారిని ఎంపి చేస్తారు. వాటిలో కొన్ని పనులు ఎంపిక చేశారు.

పండ్లతోటల అభివృద్ధి, అవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలి.

మొక్క ఎండితే దాని స్థానంలో మరొకటి నాటాలి.

ప్రతి కూలీకి సగటు వేతనం అందేలా చూడాలి.

ప్రతి కుటుంబానికి 100 రోజుల పని కల్పించాలి

జాబ్ కార్డులు అప్‌డేట్ చేయడం, ఏడు రకాల రికార్డులను నిర్వహించాలి.

పని ప్రదేశంలో బోర్డుల ఏర్పాటు, పని వారీగా ఫైల్స్ నిర్వహించాలి.

సామాజిక తనిఖీల రికవరీలు, మస్టర్ వెరిఫకేషన్‌లో నిర్లక్ష్యాన్ని సహించరు.

వ్యవసాయ, అనుబంధ కార్యక్రమాల్లో 60 శాతం ప్రగతి చూపాలి.

# నేల బారు రాజకీయాల్లో నేతలు

ఏలూరు, సెప్టెంబర్ 28, తమలపాకుతో నువ్వకొటి అంటే.. తలుపు చెక్కతో నేను రెండు అంటా అన్నట్లుగా ఏపీలో రెండు పార్టీల నేతలూ.. సోషల్ మీడియా కార్యకర్తలు చెలరేగిపోతున్నారు. సోషల్ మీడియా ఓపెన్ చేస్తే రెండు పార్టీలకు చెందిన వారి పోస్టులే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఒకరినొకరు అసభ్యంగా తిట్టుకుంటున్నారు. కుటుంబాల కేంద్రంగా ఆన్ లైన్ వేదికగా రచ్చ చేసుకుంటున్నారు. వాళ్ల పోస్టులు .. వీళ్ల పోస్టులు వాళ్లూ వైరల్ చేసుకుంటున్నారు. ఫలానా టీడీపీ వారియర్ ఇలా పోస్టు పెట్టాడు.. దీనికి కౌంటర్ అంటూ.. మరో పార్టీ వాళ్లు పోస్టులు పెడుతున్నారు. అలా.. వారికి తెలియకుండానే ఇతరుల పోస్టులు వైరల్ చేస్తున్నారు. దీం వారి వారి పార్టీలను.. నేతల్ని వారికి తెలియకుండానే బద్నాం చేసుకుంటున్నారు. ఎన్టీఆర్ హెల్త్ వర్శిటీ పేరు మార్చి వైఎస్ఆర్ పేరు పెట్టాలని జగన్ నిర్ణయించిన తర్వాత పూర్తి స్థాయిలో యుద్ధం జరుగుతోంది. సీనియర్ ఎన్టీఆర్ ఎలాంటి వ్యక్తి.. వైఎస్ఆర్ క్యారెక్టర్ ఎలాంటి అనే చర్చను ప్రారంభించేశారు. ఒకరికొకరు పోటీగా వీడియోలు పోస్ట్ చేసుకుంటున్నారు. ఎన్టీఆర్ పై దాడిశెట్టి రాజా లాంటి నేతలు చేసే రకరకాల వ్యాఖ్యాలను సోషల్ మీడియాలో రకరకాలుగా ప్రజెంట్ చేస్తున్నారు. పోటీగా తెలుగుదేశం పార్టీ నేతలు కూడా గతంలో రోశయ్య మాట్లాడిన మాటలను వైరల్ చేస్తున్నారు. తాజాగా జగ్గారెడ్డి వైఎస్ చనిపోయిన సమయంలో ఏ మాత్రం బాధ లేకుండా కుటుంబం అంతా కూర్చుని ముఖ్యమంత్రి పదవి గురించి చర్చించుకున్నారని చేసిన వ్యాఖ్యలనూ హైలెట్ చేస్తూ కామెంట్లు చేస్తున్నారు. వైఎస్ఆర్‌సీపీనేతలు చంద్రబాబు మాకు ఎన్టీఆర్ అవసరం లేదని అన్నారంటూ ఓ పత్రికలో వచ్చిన క్లిప్పింగ్‌ను పోస్టర్లుగా ప్రింట్ చేసి అంటించారు. వాటిని సోషల్ మీడియాలో విపరీతంగా సర్క్యులేట్ చేశారు. ఇప్పుడు టీడీపీ నేతలు పోటీగా భారత్ పే కు పోటీగా భారతీపే అనే పోస్టర్లు అంటిస్తున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పేటీఎంకు పేరడీగా పేసీఎం పోస్టర్లు తెచ్చి నలభై శాతం కమిషన్లు యాక్సెప్ట్ చేస్తారన్నట్లుగా ప్రచారం చేశారు. ఈ ప్రచారం దేశవ్యాప్తంగా వైరల్ అయింది. ఇప్పుడు భారతీ పే పేరుతో టీడీపీ నేతలు పోస్టర్లు వేస్తున్నారు. స్ట్రాటజిస్టులను పెట్టుకుని మరీ సోషల్ మీడియా సైన్యాలను నడిపిస్తున్నాయి. రూ. కోట్లు ఖర్చు పెడుతున్నాయి. ఇంత భారీగా ఖర్చు పెట్టి మరీ నేల బారు రాజకీయం చేసుకుంటున్నాయి.సోషల్ మీడియాలో ట్రోల్స్‌ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు గోడలకెక్కుతున్నాయి. గతంలో చంద్రబాబు వియ్ డోంట్ నీడ్ ఎన్టీఆర్ అని అన్నారంటూ?

ఓ ఇంగ్లిష్ పత్రికలో వచ్చిన వార్తను పెద్ద పెద్ద పోస్టర్లు చేసి వైసీపీ నేతలు అంటిస్తున్నారు. ఇప్పుడు టీడీపీ నేతలు పోటీగా భారత్ పే కు పోటీగా భారతీపే అనే పోస్టర్లు అంటిస్తున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పేటీఎంకు పేరడీగా పేసీఎం పోస్టర్లు తెచ్చి నలభై శాతం కమిషన్లు యాక్సెప్ట్ చేస్తారన్నట్లుగా ప్రచారం చేశారు. ఈ ప్రచారం దేశవ్యాప్తంగా వైరల్ అయింది. ఇప్పుడు భారతీ పే పేరుతో టీడీపీ నేతలు పోస్టర్లు వేస్తున్నారు. ఇటీవలి కాలంలో ఏపీలో రాజకీయాలు కుటుంబాలను టార్గెట్ చేసుకోవడం కామన్ అయిపోయింది. వైసీపీ నేతలు టీడీపీ నేతల కుటుంబాలను.. వారి కుటుంబసభ్యులనే టార్గెట్ చేసుకుంటూండటంతో మొహమాటాలు వదిలి టీడీపీ నేతలూ అదే పని చేస్తున్నారు. ప్రస్తుతం లిక్కర్ స్కాంలో విజయసాయిరెడ్డి అల్లుడు విచారణ ఎదుర్కొంటున్నారు. ఆయనను ఎప్పుడైనా అరెస్ట్ చేయవచ్చున్న ప్రచారం జరుగుతోంది. ఆ విజయసాయిరెడ్డి అల్లుడు సాక్షిలో వందల కోట్ల పెట్టుబడి పెట్టారు. అసలు ఆయన ఢిల్లీ లిక్కర్ స్కాంలో పెట్టిన పెట్టుబడి అంతా.. ఏపీ నుంచి లిక్కర్ స్కాంలో వసూలు చేసిందేనన్న ఆరోపణలు టీడీపీ నేతలు చేస్తున్నారు. ఈ క్రమంలో భారతిపై తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పుడీ వ్యవహారం పోస్టర్లకు ఎక్కింది.

# కొడాలి నాని మౌనం ఎందుకని




విజయవాడ, సెప్టెంబర్ 28,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి.. అసెంబ్లీ సాక్షిగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరు మార్పుపై ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీతోపాటు ఇతర పార్టీల నేతలలూ విమర్శలు గుప్పించారు. చివరకు సీఎం జగన్ తీసుకున్న నిర్ణయంపై ఆయన సోదరి, వైయస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల, జగనన్న వదిలిన బాణం సైతం ముమ్మాటికి తప్పేనని విస్పష్టంగా చెప్పేశారు.అయితే ఈ వ్యతిరేకత అంతటితో ఆగలేదు. హెల్త్ యూనివర్శిటీకి వైయస్ఆర్ పేరు పెట్టడం వైసీపీలోని నాయకులు, కార్యకర్తలు సైతం అంగీకరించలేకపోతున్నట్లు సమాచారం. మాజీ మంత్రి కొడాలి నాని అయితే ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ నిర్ణయంపై రగిలిపోతున్నారని తెలుస్తోంది. ముఖ్యమంత్రి జగన్‌వి పిల్ల చేష్టల్లా ఉన్నాయంటూ కొడాలి నాని తన సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించారని చెబుతున్నారు. ఇన్నాళ్లు జగన్ ఏదీ మాట్లాడమంటే.. మీడియా ముందు మాట్లాడానని. కానీ తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ పేరు మీద ఉన్న హెల్త్ యూనివర్శిటీకి వైఎస్ఆర్ పేరు పెడతానంటే మాత్రం తాను సమర్ధించలేననీ, అయినా జగన్ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల జిల్లాలోనూ, సొంత నియోజకవర్గంలోనూ మొహం చూపుకునే పరిస్థితి లేకుండా పోయిందని కొడాలి నాని వాపోతున్నారని ఆయన సన్నిహితులు అంటున్నారు. తెలుగుదేశం అధ్యక్షుడు చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేశ్ , జనసేన అధినేత పవన్ కల్యాణ్, తెలంగాణ కాంగ్రెస్ నాయకురాలు రేణుకా చౌదరిపై జగన్ ఆదేశాల మేరకు విమర్శలు చేశాననీ, ఇంకా చేయమన్నా చేస్తాను కానీ, ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్పు నిర్ణయాన్ని సమర్థిస్తూ మాత్రం మాట్లాడటం తన వల్ల కాదని ఆయన స్పష్టం చేసినట్లు చెబుతున్నారు. వచ్చేది ఎన్నికల సీజన్.. కావడంతో ఈ నేపథ్యంలో ఆచి తూచి అడుగులు వేయాలని.. కానీ ఇవేమి పట్టించుకోకుండా.. స్ జగన్ ఏ రోజు ఏ పిచ్చి నిర్ణయం తీసుకుని సమర్ధించమంటూ హుకుం జారీ చేస్తారో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని ఆయన తలకొట్టుకుంటున్నట్లు కొడాలి నాని సన్నిహితులు చెబుతున్నారు. హెల్త్ యూనివర్శిటీ పేరు మార్పుపై ముందుగానే కొడాలి నానికి సమాచారం ఉందని అంటున్నారు. అసెంబ్లీ వర్షాకాల సమావేశాల చివరి రోజు.. ఈ పేరు మార్పు వ్యవహారంపై ప్రభుత్వానికి మద్దతుగా మాట్లాడాలంటూ..నానికి తాడేపల్లి ప్యాలెస్ నుంచి నేరుగా ఫోన్ కూడా వచ్చిందని చెబుతున్నారు. కానీ ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరు మార్పు విషయంలో జగన్ తో ఏకీభవించలేకపోతున్న కొడాలి నాని ప్రభుత్వ నిర్ణయానికి మద్దతుగా మాట్లాడటం ఇష్టం లేకే అసెంబ్లీకి ఆ రోజు డుమ్మా కొట్టారని నాని సన్నిహితులు చెబుతున్నారు. అంతేకాదు.. హెల్త్ యూనివర్శిటీ పేరు మార్పుపై ఇంత రచ్చ నడుస్తున్నా... కొడాలి నాని నుంచి ఎటువంటి స్పందనా లేకపోవడంపై తాడేపల్లి ప్యాలెస్ వర్గాలు ఆగ్రహంతో ఉన్నారంటున్నారు.జగన్ తొలి కేబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత.. కొడాలి నాని విపక్ష నేతలపై ముఖ్యంగా చంద్రబాబు, లోకేష్ లపై అనుచిత వ్యాఖ్యలతో చెలరేగిపోయారు. అయితే మంత్రిపదవి పోగానే మాత్రం సైలెంట్‌టైపోయారు. మంత్రి పదవి ఊడిపోయిన తొలి రోజుల్లో తన నియోజకవర్గంలోని తన సొంత పశువుల పాకలో విశ్రాంతి తీసుకున్నారు. లేదా అజ్ఞాత వాసం చేశారు. ఆ ఫొటోలు అప్పట్లో సామాజిక మాధ్యమంలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. మళ్లీ ఇటీవలి కాలంలో జగన్ మళ్లీ తన కేబినెట్ ను పునర్వ్యవస్థీకరిస్తారనీ, గత కేబినెట్ లో నోరున్న మంత్రిగా గుర్తింపు పొందిన నానికి చాన్స్ ఉంటుందనీ వార్తలు రావడంతో ఆయన మళ్లీ గొంతు సవరించుకున్నారు. వరుస మీడియా సమావేశాలలో విపక్ష నేతలపై గతం కంటే ఎక్కువగా బూతుల వర్షం కురిపించేశారు. ఇక మంత్రిపదవి పక్కా అనుకునే లోగానే ఉరుములేని పిడుగులా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరు మార్పు అంశం నాని ఆశలపై నీళ్లు చల్లిందని చెప్పాలి. ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరు మార్పునకు మద్దతుగా నాని నోరు విప్పకపోవడం.. సన్నిహితుల వద్ద జగన్ నిర్ణయాన్ని తప్పుపడుతూ వ్యాఖ్యలు చేయడంతో ఇక కొడాలి నానికి మాజీ మంత్రి అనేది శాశ్వత హోదాగా మిగిలిపోక తప్పదని పార్టీ వర్గాలే అంటున్నాయి. నాడు కొడాలి నానికి రాజకీయ భిక్ష పెట్టిన ఎన్టీఆర్ పేరే ఇప్పుడు ఆయన రాజకీయంగా కనుమరుగయ్యే పరిస్థితి కల్పించిందని.. ఇది ఆ(ఎన్టీఆర్) దేవుడి స్క్రిప్టేననీ నాని వ్యతిరేకులు సెటైర్లు వేస్తున్నారు.

# సీపీఎం అందోళన

విశాఖపట్నం కేంద్ర ప్రభుత్వం నుంచి దేశ ప్రజలను కాపాడటమే తమ కర్తవ్యమని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతూ.. ప్రభుత్వ సంస్థలను అమ్మడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందని విమర్శించారు.దేశ రక్షణ భేరి కార్యక్రమం చివరి రోజు విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహించారు.సరస్వతీ పార్కు నుంచి డాబాగార్డెన్స్, ఎల్ఐసీ బిల్డింగ్ మీదుగా వైయస్ఆర్ సెంట్రల్ పార్క్ వరకు మహాప్రదర్శన నిర్వహించారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం స్వదేశీ పెట్టుబడిదారులైన అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను దోచిపెడుతున్నారని విమర్శించారు.ప్రపంచంలో చమురు ధరలు తగ్గుతున్నా.. మన దేశంలో ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారన్నారు.

# జగన్ మాస్టర్ ప్లాన్

విజయవాడ, సెప్టెంబర్ 28, ఎన్టీఆర్ పేరు విషయంలో రగడ ఆగడం లేదు. అన్ని వర్గాల నుంచి కొంత వ్యతిరేకత మొదలయింది. ఎన్టీఆర్ పేరు హెల్త్ యూనిర్సిటీకి తొలగించి వైఎస్సార్ పేరు పెట్టడంపై ఇప్పటికీ ప్రభుత్వం విమర్శలను ఎదుర్కొంటోంది. అందుకే నష్ట నివారణ చర్యలకు దిగేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది. వైఎస్సార్ పేరును హెల్త్ యూనివర్సిటీకి కొనసాగిస్తూనే ఆయనకు భారతరత్న ఇవ్వాలంటూ కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున సిఫార్సు చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీంతో ఎన్టీఆర్ విషయంలో తాము తీసుకున్న నిర్ణయానికి విరుగుడు అని జగన్ సయితం భావిస్తున్నారు. దాదాపు రెండున్నర దశాబ్దాలుగా ఉన్న ఎన్టీఆర్ పేరు తొలగించడంపై అభ్యంతరాలు రాష్ట్ర వ్యాప్తంగా వ్యక్తమవుతున్నాయి. అధికార భాషా సంఘం అధ్యక్ష పదవి నుంచి యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తప్పుకున్నారు. ఎన్టీఆర్ అంటే అన్ని వర్గాల్లో ఒకరకమైన అభిమానం ఉంది. ఆ పేరును తొలగించడంపై ప్రజల్లోనూ కొంత వ్యతిరేకత కనపడుతుంది. సొంత పార్టీ నేతల్లోనూ ఈ విషయంపై చర్చ జరుగుతుంది. అధినాయకత్వం ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయమని వైసీపీ నేతలు సయితం భావిస్తున్నారు. ముఖ్యంగా కోస్తా, ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎన్టీఆర్ పేరు తొలగింపు ప్రభావం పడే అవకాశాలు లేకపోలేదని పార్టీ హైకమాండ్ కు కూడా అనుమానం వచ్చింది.దీంతో పాటు అన్ని రాజకీయ పార్టీలు ఎన్టీఆర్ పేరు మార్పును వ్యతిరేకిస్తున్నాయి. రాజకీయ పార్టీలను అంటే జగన్ లెక్క చేయరు. కానీ ప్రజల్లో ఒకరకమైన భావన ఏర్పడింది. చనిపోయిన వారి పేర్లను తొలగించడం ఏంటన్న ప్రశ్న కొందరి నుంచి ఎదురవుతుంది. ఇంటలిజెన్స్ నివేదికలు కూడా అవే చెబుతున్నాయి. ఎన్టీఆర్ ఒక సామాజికవర్గానికి చెందిన నేత కాదు. బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా పైకి తీసుకొచ్చింది ఎన్టీఆర్ అని ఇప్పటికీ నమ్ముతారు. వచ్చే ఎన్నికల్లో బీసీ ఓటు బ్యాంకు పై జగన్ నమ్మకం పెట్టుకున్నారు. కానీ ఎన్టీఆర్ పేరు మార్పుతో కొంత శాతాన్నైనా కోల్పోవడానికి ఇష్టపడటం లేదు. అందుకే జగన్ కొత్త ఆలోచనను అమలు చేసేందుకు నిర్ణయించుకున్నారు. ... ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరనున్నారు. అవసరమైతే అసెంబ్లీలో తీర్మానం చేసి మరీ పంపాలని నిర్ణయించారు. ఒకవేళ ఎన్టీఆర్ భారతరత్న కేంద్ర ప్రభుత్వం ప్రకటించినా దానిని అందుకునేది ఆయన భార్య లక్ష్మీ పార్వతి. అందుకే కేంద్రంలోని పెద్దలపై వత్తిడి తెచ్చి భారతరత్నను ఎన్టీఆర్ కు ఇప్పించాలన్న పట్టుదలతో జగన్ ఉన్నట్లు తెలిసింది. దీనివల్ల చంద్రబాబును రాజకీయంగా ఇబ్బంది పెట్టినట్లవుతుంది. అంతేకాదు శాశ్వతంగా జగన్ పేరు ఎన్టీఆర్ అభిమానుల్లోనూ నిలిచిపోతుంది. హెల్త్ వర్సిటీ పేరు మార్పు కూడా కనుమరుగవుతుంది. తమపై విమర్శలు చేసే బీజేపీ నేతలకు కూడా చెక్ పెట్టవచ్చు. అందుకే ఎన్టీఆర్ కు భారతరత్నను ఇవ్వాలన్న డిమాండ్ వైసీపీ నుంచి త్వరలో వినపడనుంది.

# తారక్ కు మద్దతుగా వైసీపీ

గుంటూరు, సెప్టెంబర్ 28, ఎన్టీఆర్ రాజకీయాల్లో లేరు గాని..ఆయన చుట్టూ మాత్రం ఎప్పుడు రాజకీయాలు నడుస్తూనే ఉంటాయి. 2009లో మాత్రమే ఎన్టీఆర్ టీడీపీ తరుపున ప్రచారం చేశారు. ఆ తర్వాత రాజకీయాలకు దూరమయ్యారు. కానీ తన కట్టే కాలే వరకు టీడీపీతోనే ఉంటానని చెప్పి?సైలెంట్ అయిపోయారు. ఇక ఇటీవల ఏపీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై కూడా ఎన్టీఆర్ ఆచి తూచి స్పందిస్తున్నారు. ఇదే క్రమంలో టీడీపీ శ్రేణులు తారక్‌ని గట్టిగా టార్గెట్ చేస్తున్నారు. అసలు ఎన్టీఆర్ మద్దతు తమకు అక్కర్లేదు అనే విధంగా మాట్లాడుతున్నారు.అయితే ఇలా ఎన్టీఆర్‌పై టీడీపీ శ్రేణులు ఫైర్ అవుతుండటంతో..తారక్‌కు వైసీపీ శ్రేణులు మద్దతుగా నిలుస్తున్నాయి. ఇప్పటికే ఎన్టీఆర్ పేరుతో టీడీపీలో చిచ్చు లేపారు. అలాగే ఎన్టీఆర్ ఫ్యాన్స్ మద్దతు దక్కించుకునేందుకు ఇంకా రకరకాల ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. వాస్తవానికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ రెండుగా చీలిపోయారు. కొందరేమో టీడీపీకి మద్దతు ఇస్తుంటే..మరికొందరు వైసీపీకి మద్దతు ఇస్తున్నారు. అయితే పూర్తిగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ మద్దతు దక్కించుకోవడానికి వైసీపీ గట్టిగానే ట్రై చేస్తుంది.ఇదే క్రమంలో మధ్యలోకి బీజేపీ వచ్చి చేరింది. ఎప్పుడైతే అమిత్ షా..ఎన్టీఆర్‌తో భేటీ అయ్యారో అప్పటినుంచి..ఎన్టీఆర్ తమవాడు అని బీజేపీ ప్రచారం చేసుకుంటుంది. ఎన్టీఆర్ బీజేపీ కోసం ప్రచారం చేస్తారని ప్రకటనలు చేస్తున్నారు. ఇక తాజాగా ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్పుపై జూనియర్ ఎన్టీఆర్ స్పందించిన తీరుపై టీడీపీ శ్రేణులు ఫైర్ అవుతున్నాయి. ఈ క్రమంలో బీజేపీ నేతలు..ఎన్టీఆర్‌కు మద్దతు తెలుపుతున్నారు. అప్పుడు ఎన్టీఆర్‌కూ వెన్నుపోటు పొడిచి..ఇప్పుడు ప్రేమ వలకబోస్తున్నారని, ఇక జూనియర్ ఎన్టీఆర్‌ని అవమానించడం దగా రాజకీయాలకు నిదర్శనమని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ట్వీట్ చేశారు.అలాగే యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్చి..వైఎస్సార్ పేరు పెట్టడం ముమ్మాటికి దుర్మార్గమైన చర్య అని అంటున్నారు. అంటే ఎన్టీఆర్ ఫ్యాన్స్ సపోర్ట్ దక్కించుకోవాలని బీజేపీ కూడా గట్టిగానే ట్రై చేస్తుంది. మరి చివరికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ మద్దతు ఎవరికి ఉంటుందో చూడాలి.


# ప్రైవేట్ ట్రావెల్స్ దందా

విజయవాడ, సెప్టెంబర్ 28,ఏపీలో దసరాకు సొంత ఊళ్లకు వెళదామని ప్లాన్ చేసుకున్నవాళ్లకు ప్రైవేట్ ట్రావెల్స్ ట్విస్ట్ ఇచ్చాయి. ఈ ఏడాది కూడా టికెట్ల రేట్లు అమాంతం పెంచేశాయి. టిక్కెట్ల ధరలు భారీగా పెంచేందుకు సిద్ధమయ్యాయి. అక్టోబరు 5న దసరా కావడంతో ప్రయాణికులు సొంత ఊరికి వెళ్లేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు. ఇప్పటికే స్కూళ్లు, విద్యా సంస్థలకు సెలవులు ఇవ్వడంతో కొంతమంది ఊళ్లకు వెళ్లిపోయారు. కొంతమంది ఈ నెలాఖరు, వచ్చే నెల ఒకటి, రెండు తేదీల్లో ప్రయాణాలు ప్లాన్ చేసుకుంటున్నారు. ఈ నాలుగైదు రోజులు ఛార్జీలను భారీగా పెంచేశారు.ఏసీ స్లీపర్, ఏసీ సీటర్, నాన్ ఏసీ స్లీపర్, నాన్ ఏసీ సీటర్‌లో ధరలు పెరిగాయి. రూట్‌ను బట్టి, డిమాండ్ ఉన్న మార్గాల్లో రేట్లు అమాంతం పెంచారు. విజయవాడ-విశాఖ రూట్ గమనిస్తే మామూలుగా ఆర్టీసీ ఏసీ సర్వీసుల్లో రూ.750పైన ఉంది. అమరావతిలో రూ.800, సూపర్ లగర్జరీ రూ.650లు ఛార్జీలు. కొన్ని ప్రైవేటు ట్రావెల్స్ మాత్రం ఏసీ టికెట్ ధరను రూ. వెయ్యి నుంచి రూ.1200 వరకు వసూలు చేస్తున్నాయి. అదే స్లీపర్ అయితే రూ.1,200-రూ.1,500 వరకు పెంచారు. నాన్ ఏసీ స్లీపర్ రూ.1,200. కొన్ని ట్రావెల్స్ ఏసీ సర్వీసుల్లో టిక్కెట్ ధరను ఏకంగా రూ.2,000-2,500 వరకూ వసూలు చేస్తున్నాయనే విమర్శలు ఉన్నాయివిజయవాడకు బెంగళూరు, చెన్నై నుంచి వచ్చే ఏసీ సర్వీసుల్లో టిక్కెట్ ధరలను రూ.2వేల వరకు పెంచారు. హైదరాబాద్ నుంచి ఏపీకి వచ్చే బస్సుల్లో కూడా ఈ దందా కొనసాగుతోంది. అంతేకాదు ఈ ధరలు ఇంకా భారీగా పెరుగుతాయని చెబుతున్నారు. చివరిలో డిమాండ్‌ను బట్టి వసూలు చేస్తారనే చర్చ జరుగుతోంది. మరోవైపు ఆర్టీసీ ప్రయాణికుల రద్దీని బట్టి స్పెషల్ సర్వీసుల్ని ఏర్పాటు చేసింది.. సాధారణ ఛార్జీలే వసూలు చేస్తోంది. కానీ ప్రైవేట్ ట్రావెల్స్ మాత్రం టికెట్ల ధరలను అమాంతం పెంచారు.

# ముందస్తు వ్యూహాలు...

తిరుపతి, సెప్టెంబర్ 28, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి షెడ్యూల్ ప్రకారం 2024 ఏప్రిల్ లో ఎన్నికలు జరగాలి. అయితే ప్రధాన ప్రత్యర్థులైన వైఎస్సార్ కాంగ్రెస్, తెలుగుదేశం, జనసేన కార్యకలాపాలు పరిశీలిస్తే ఇప్పటి నుంచే యుద్ధానికి సిద్ధమవుతున్నట్లు స్పష్టమవుతోంది. టీడీపీ, జనసేన కన్నా వైసీపీ మాత్రం ఏ క్షణంలోనైనా ఎన్నికలు వస్తే ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉంది. ముందస్తుకు వెళ్లడమే వైసీపీకి మంచిది అన్నట్లుగా పలువురు నేతల నుంచి కూడా సానుకూల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఒకరకంగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తే విజయం సులువుగా దక్కుతుందని అధినేతకు చెబుతున్నారు. లబ్ధిదారులకు నేరుగా నగదు ప్రస్తుతం రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం లబ్ధిదారులకు నేరుగా నగదును వివిధ పథకాల రూపేణా పంపిణీ చేస్తోంది. అమ్మ ఒడి, చేయూత, విద్యా దీవెన తదితర పథకాలకు లబ్ధిదారుల ఖాతాల్లోనే నేరుగా నగదును జమ చేస్తున్నారు. దీనివల్ల ప్రజల్లో సానుకూల అభిప్రాయం నెలకొందని భావిస్తున్నారు. అంతేకాకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లోను ఘనవిజయం సాధించామని, ఇదే ఊపును ఎన్నికలవరకు కొనసాగించాలంటే కష్టమవుతుందని, ముందస్తుకు రావడమే మంచిదని పలువురు ఎమ్మెల్యేలు కూడా ప్రభుత్వ రాజకీయ సలహాదారులకు తెలియజేస్తున్నారు. కోస్తా, రాయలసీమ, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాల్లోను పార్టీ పటిష్టంగా ఉందని, ముఖ్యమంత్రి జగన్ అభిలషించినట్లుగా రెండోసారి అధికారంలోకి రావాలంటే కొంచెం ముందుకు జరగడమే మంచిదంటున్నారు. ఇతర పార్టీలను కుదురుకోనివ్వకూడదు.. ముందస్తుకు సంబంధించి జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు చేసిన ట్వీట్ ఆ పార్టీలో ఇంకాస్త వేడిని రగిలించింది. షెడ్యూల్ ప్రకారం 2024 ఏప్రిల్ లో జరిగే ఎన్నికలకు సంబంధించిన సమయం తెలుగుదేశం, జనసేనకు సరిపోతుందని, వారు ఈలోగా అన్ని నియోజకవర్గాల్లో కుదురుకోవడానికి, అభ్యర్థులను ఎంపిక చేసుకోవడానికి సమయం సరిపోతుంది. ముందస్తుకు వెళితే ఈ రెండు పార్టీలు ఇబ్బంది పడతాయని, ముందస్తుకు వెళ్లి వారిని కుదురుకోనివ్వకుండా చేస్తే విజయం వైసీపీ పరమవుతుందనే అభిప్రాయంలో నేతలంతా ఉన్నారు. ముందస్తుకు వెళ్లడంవల్ల ఈ పార్టీలు పుంజుకోలేవని, రాజకీయంగా తమకు కలిసివస్తుందని ఇదే మంచి తరుణమనే చర్చ పార్టీలో నడుస్తోంది. అంతేకాకుండా ముందస్తు ఎన్నికలు జరగబోతున్నాయనే చర్చ ద్వారా ప్రజల్లో కూడా రాజకీయంగా వేడివాతావరణం నెలకొంటుందని, దీనివల్ల వారు రాజకీయంగా యూటర్న్ తీసుకునే అవకాశం ఉండదని, ఇతర పార్టీలవైపు వారిని మళ్లించకుండా సాధ్యమైనంత త్వరగా ముందస్తుకు రావడమే వ్యూహాత్మకమనే భావనలో వైసీపీ నేతలున్నారు. వారి వ్యూహం ఫలించి రెండోసారి ప్రజలు అధికారం కట్టబెడతారా? లేదా? అనే విషయంలో స్పష్టత రావాలంటే ఎన్నికలు జరిగేవరకు వేచిచూడక తప్పదు.!!

# నేడు ప్రపంచ హృదయ దినోత్సవం




ప్రపంచ హృదయ దినోత్సవం ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబరు 29 న జరుపుకుంటారు. ఈ దినోత్సవమును ప్రపంచ ఆరోగ్య సంస్థ, వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ లు సంయుక్తంగా నిర్వహిస్తాయి. ఈ రోజున ప్రతి ఒక్కరు గుండె జబ్బులపై అవగాహన పెంచుకొని గుండె జబ్బులు రాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకొంటారు.గుండెపోటు, గుండె జబ్బులను నివారించడంకోసం 1946లో జెనీవా దేశంలో వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ సంస్థ ఏర్పాటయింది. 1999లో అప్పటి వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ తొలిసారిగా ఈ దినోత్సవాన్ని జరిపాడు. అలా 2000 నుండి ప్రపంచవ్యాప్తంగా ప్రారంభించబడింది. 2010 వరకు సెప్టెంబరు నెలలోని ఆఖరి ఆదివారం నిర్వహించబడిన ఈ దినోత్సవం, 2011వ సంవత్సరం నుంచి సెప్టెంబరు 29వ తేదీన నిర్వహించబడుతోంది. గుండెను ఆరోగ్యంగా చూసుకోవడం, వ్యాధి రాకుండా అవగాహన కలిగించడం మొదలైన అంశాలపై ప్రపంచవ్యాప్తంగా ఈ రోజున ప్రచారం చేస్తారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ,వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ సంయుక్తంగా దాదాపు 100 దేశాలలో 196 కార్డియాలజీ సొసైటీలను ఏర్పాటుచేసి వాటిద్వారా ఆరోగ్య తనిఖీలు నిర్వహించడం, నడక పరుగులకు సందబంధించిన ఆటలు ఆడించడం, బహిరంగ చర్చలు సైన్స్ ఫోరాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యక్తులు, కుటుంబాలు, సంఘాలు, ప్రభుత్వాలు మొదలైనవి గుండె ఆరోగ్యం, ఇతరుల బాధ్యతలను స్వీకరించే కార్యకలాపాల్లో పాల్గొంటాయి. ఈ ప్రచారం ద్వారా అన్ని దేశాల ప్రజలను ఏకంచేసి, ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యకరమైన జీవితాన్ని ప్రోత్సహించడానికి అంతర్జాతీయ కార్యక్రమాలను నడిపిస్తుంది. హృదయం ఆరోగ్యంగా వుండాలంటే ఎప్పుడూ నవ్వుతూ వుండాలి. మీ హృదయాన్ని ఆరోగ్యకరమైన స్థితిలో ఉంచడానికి ఉత్తమ మార్గం సరైన ఆహారం, సరైన నిద్ర, ఒత్తిడికి దూరంగా వుండటం.

## ఏపీలో ఏసీబీ దాడులు..రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన వీఆర్వోలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో లంచగొండి అధికారులపై ఏసీబీ అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. బాధితుల నుంచి వస్తున్న ఫిర్యాదుల మేరకు దాడులు నిర్వహించి నిందితులను పట్టుకుని కేసు నమోదు చేస్తున్నారు. తాజాగా ఇవాళ ఏపీలోని రెండు జిల్లాలో లంచం తీసుకుంటున్న ఇద్దరు గ్రామ రెవెన్యూ అధికారులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడం సంచలనం కలిగించింది.గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం వరగాన గ్రామ పంచాయతీ కార్యాలయంపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. పట్టా పుస్తకం కోసం బాధితుడి నుంచి రూ. 8వేలు లంచం తీసుకున్న మౌలాలి అనే వీఆర్‌వోను పట్టుకున్నారు. అదేవిధంగా అనకాపల్లి జిల్లా ములుగపుడి పంచాయతీ



కార్యాలయంపై ఏసీబీ అధికారులు దాడులు చేశారు. పట్టా పాస్ పుస్తకం కోసం వీఆర్‌వో రూ. 40వేలు డిమాండ్ చేయగా రూ. 20వేలు తీసుకుంటుండగా అక్కడే మాటువేసిన ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వీఆర్‌పై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

# గోదావరి జిల్లాలకు పాదయాత్ర

రాజమండ్రి, సెప్టెంబర్ 28,ఏపీలో అమరావతిలోనే రాజధాని కోరుతూ రైతులు చేపట్టిన మహాపాదయాత్ర ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్ని దాటి గోదావరి జిల్లాల్లోకి ప్రవేశించింది. ఇప్పటివరకూ ఈ రెండు జిల్లాల్లో పాదయాత్ర సజావుగానే సాగిపోయినా గోదావరి జిల్లాలతో అసలు పరీక్ష ప్రారంభం కానుంది. ఇక్కడ మొదలయ్యే ఈ పరీక్ష ఉత్తరాంధ్రకు వెళ్లి సరికి మరింత తీవ్రం కానుంది. దీంతో ఈ పరీక్షలో రైతులు పాసైతే సరే సరి లేదంటే ఆ ప్రభావం వచ్చే ఎన్నికలపై పడటం ఖాయంగా కనిపిస్తోంది. అమరావతి పాదయాత్ర అమరావతి రాజధాని కోరుతూ రైతులు చేస్తున్న పాదయాత్ర విజయవంతంగానే కొనసాగుతోంది. ముఖ్యంగా గుంటూరు జిల్లాల్లో రైతుల పాదయాత్రకు పెద్దగా ఇబ్బందులు తలెత్తలేదు. కానీ కృష్ణాజిల్లాకు వచ్చేసరికి మాజీ మంత్రి కొడాలినాని ఎమ్మెల్యేగా ఉన్న గుడివాడలో పాదయాత్ర కొంత ఉద్రిక్తతలకు కారణమైంది. అమరావతి ఉద్యమాన్ని చులకన చేస్తూ వ్యాఖ్యలు చేస్తున్న కొడాలి నాని అడ్డాలో రైతులు తమ సత్తా చాటుకోవాలని నిర్ణయించుకోవడమే ఇందుకు కారణం. అనుకున్నట్లుగా మహిళా రైతులు తొడలు కొట్టి మరీ గుడివాడలో నానిపై సవాళ్లు విసిరారు. అయితే ఇంతవరకూ బాగానే ఉన్నా రాబోయే రోజుల్లో రైతుల యాత్ర ఇంత సజావుగా సాగే అవకాశాలు తక్కువగానే కనిపిస్తున్నాయి. గోదావరిజిల్లాల నుంచి అగ్నిపరీక్ష కమ్మ సామాజిక వర్గ ప్రభావం కనిపించే ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లో అమరావతి రైతుల పాదయాత్రకు ఊహించినట్లుగానే మంచి మద్దతే లభించింది. అయితే ఇప్పుడు గోదావరి జిల్లాల్లోకి యాత్ర ప్రవేశించింది. దీంతో గోదావరి జిల్లాల్లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు రైతులకు ఏమాత్రం సహకరిస్తాయో తెలియదు. ఓవైపు గోదావరి జిల్లాలకు చెందిన మంత్రులు కూడా పాదయాత్రపై తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు. అసలే గోదావరి జిలాల్లో ఈసారి తమకు విజయావకాశాలు మెరుగ్గా ఉంటాయని భావిస్తున్న టీడీపీ-జనసేన నేతలు ఈ యాత్రను విజయవంతం

## రెచ్చగొడుతున్న మంత్రులు

చేసేందుకు ప్రయత్నిస్తారు. అదే సమయంలో వైసీపీ నేతలు విమర్శలు ఎక్కుపెట్టడం ఖాయం. స్థానికంగా యాత్ర సందర్భంగా ఉద్రిక్తతలు రెచ్చగొట్టే ప్రయత్నాలు కూడా తప్పకపోవచ్చు. దీంతో యాత్రకు అసలు పరీక్ష మొదలైనట్లే. ఉత్తరాంధ్రను రెచ్చగొడుతున్న మంత్రులు వచ్చేనెలలో అమరావతి పాదయాత్ర ఉత్తరాంధ్ర జిల్లాల్లోకి ప్రవేశిస్తుంది. అప్పటికల్లా ఇక్కడి వాతావరణాన్ని పూర్తిగా పాదయాత్రకు వ్యతిరేకంగా మార్చడానికి వైసీపీ మంత్రులు,ఎమ్మెల్యేలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. తాజాగా మంత్రులు బొత్స, దాడిశెట్టి రాజా, వైసీపీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేశ్ చేసిన వ్యాఖ్యల్ని గమనిస్తే ఈ విషయం ఇట్టే అర్థమవుతుంది. ఈ యాత్రకు అండగా నిలుస్తున్న టీడీపీ నేతలపైనా దాడులు తప్పవనే హెచ్చరికలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. దీంతో రాబోయే రోజుల్లో ఏం జరగబోతోందో తెలుస్తోంది. అధికారంలో ఉన్న వారే హెచ్చరికలకు దిగితే క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఎలా ఉంటాయో సులువుగా అర్థం చేసుకోవచ్చు. అలాగే అమరావతి పాదయాత్రపై వైసీపీ వర్సెస్ విపక్షాలుగా రాజకీయ పార్టీలు విడిపోతున్న తీరు చూస్తుంటే రాబోయే ఎన్నికలకు ఈ యాత్ర ఎంత కీలకంగా మారిపోతోందో ఇట్టే అర్థమవుతుంది. ఈ యాత్రను విజయవంతం చేసుకోగలిగితే తమ విజయావకాశాలు మెరుగుపడతాయని టీడీపీ, జనసేన, బీజేపీ భావిస్తుంటే.. దీన్ని అడ్డుకోవడం ద్వారా విపక్షాల దూకుడుకు అడ్డుకట్ట వేయాలని వైసీపీ భావిస్తోంది. దీంతో ఇరువురికీ ఇదో ప్రతిష్టాత్మక వ్యవహారంగా మారిపోతోంది. గోదావరి జిల్లాల్లో పరిస్థితులు కాస్త అటు ఇటుగా ఉన్నా ఉత్తరాంధ్రకు వచ్చేసరికి వేడి రగిలించేందుకు వైసీపీ చేస్తున్న ప్రయత్నాలు చూస్తుంటే ఈ యాత్ర కచ్చితంగా రాజకీయ సమీకరణాల్ని మార్చడం ఖాయంగా కనిపిస్తోంది.

# అట్టుడుకుతున్న తాడిపత్రి

అనంతపురం, సెప్టెంబర్ 28, వరుస పొలిటికల్ ఎటాక్స్‌తో తాడిపత్రి అట్టుడికిపోతోంది. ఎప్పుడు ఎవరిపై ఎటాక్ జరుగుతుందోనని భయంతో వణికిపోతున్నారు టీడీపీ కౌన్సిలర్లు. ఇంతకీ, తాడిపత్రిలో ఏం జరుగుతోందంటే.. తాడిపత్రి నివురుగప్పిన నిప్పులా మారింది. ఎప్పుడేం జరుగుతుందో తెలియని సిట్యువేషన్ నెలకొంది. టీడీపీ కౌన్సిలర్లపై జరుగుతున్న వరస దాడులతో తాడిపత్రిలో హై టెన్షన్ వాతావరణం కంటిన్యూ అవుతోంది. లేటెస్ట్‌గా, నందలపాడు కౌన్సిలర్ విజయ్‌కుమార్‌పై జరిగిన ఎటాక్‌తో భయాందోళనలు నెలకొన్నాయి. టీడీపీ కౌన్సిలర్లపై దాడులు నిరసిస్తూ తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి భారీ ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకు దిగడంతో కొన్ని గంటలపాటు హైటెన్షన్ సిట్యువేషన్ కొనసాగింది. సేవ్ తాడిపత్రి? డీఎస్పీ డౌన్‌డౌన్ అంటూ టీడీపీ నేతలు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఎంత మందిపై దాడులు చేస్తారో చేయండి? మేమూ చూస్తామంటూ ప్రత్యర్థులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు జేసీ ప్రభాకర్‌రెడ్డి. తాడిపత్రి పోలీస్‌స్టేషన్ ముందు జేసీ ప్రభాకర్‌రెడ్డి మౌనదీక్షకు దిగడంతో హైడ్రామా నడిచింది. జేసీ ప్రభాకర్‌రెడ్డి, డీఎస్పీ చైతన్య మధ్య తీవ్ర వాగ్వాదం కూడా జరిగింది. చివరికి, నిందితులపై చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇవ్వడంతో జేసీ ప్రభాకర్‌రెడ్డి ఆందోళన విరమించారుఈ ఏడాది ప్రారంభంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తండ్రి రామిరెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం కారణంగా గొడవ మొదలైంది. దీంతో తాడిపత్రిలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఎమ్మెల్యే పెద్దారెడ్డి తన తండ్రి రామిరెడ్డి విగ్రహాన్ని తాడిపత్రి పట్టణంలో ఆవిష్కరించేందుకు ప్రయత్నించారు. తాడిపత్రి-అనంతపురం ప్రధాన రహదారిలో యాక్సిస్ బ్యాంక్ ఎదురుగా విగ్రహాన్ని ఏర్పాటు చేయదలచిన ప్రాంతంలోని విగ్రహానికి ముసుగు వేసి నిలబెట్టారు. దీనిపై టీడీపీ శ్రేణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. హైవేపై విగ్రహాలు పెట్టకూడదన్న సుప్రీం కోర్టు నిబంధనలకు విరుద్ధంగా విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు జరుగుతున్నాయని అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాడు.గతంలోనూ జేసీ ప్రభాకర్ రెడ్డి వైసీపీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు కార్యకర్తలను గాలికొదిలేశారని మండిపడ్డారు. గడప గడపకు కార్యక్రమంలో వార్డు వాలంటీర్లు తప్ప.. ఒక్క కార్యకర్త కూడా ఎమ్మెల్యేల వెంటలేరని ధ్వజమెత్తారు. కార్యకర్తల కంటే వాలంటీర్లే ఎమ్మెల్యేలకు ఎక్కువయ్యారని చెప్పారు. వైసీపీ కార్యకర్తలకు దూరమైనా వాలంటీర్లను తయారు చేసుకున్నారని, టీడీపీకి అలాంటి పరిస్థితిలేదని జేసీ ప్రభాకర్ రెడ్డి చెప్పారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయగలమని పిలుపునిచ్చారు.

# ఉక్కా, మద్యం సేవించి హంగామా..

హైదరాబాద్, సెప్టెంబర్ 28, (న్యూస్ పల్స్)రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోని ఆరుట్ల హిల్స్ వెంచర్ లోని విల్లాస్ లో అర్థరాత్రి అమ్మాయిల అబ్బాయిల హంగామా సృష్టించారు. అక్కడ సిమ్మింగ్ చేస్తూ ఉక్కా, మద్యం సేవించి ఆట, పాటలతో హోరెత్తించారు. వారి అరుపులకు గ్రామస్తులు తలపట్టుకుంటున్నారు. ఇక్కడికి ఎవరు ఎప్పుడు వస్తారో తెలియడం లేదని, అందరిని అనుమతిస్తున్నారని ఆగోళను భరించలేకపోతున్నామని అంటున్నారు. మద్యం, హుక్కా సేవించి అమ్మాయిలు, అబ్బాయిలు మత్తులో తూగుతూ డ్యాన్సులు చేస్తున్నారని, ఆ సౌండ్‌లు భరించలేక పోతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతూనే ఉంటాయని కానీ, పట్టించుకునే నాథుడు కరువయ్యారని చెబుతున్నారు. రాత్రి ఈగోళకు ఇళ్లల్లో వుండలేకపోతున్నామని, మా పిల్లలు కూడా ఇటువంటి వాటికి అలవాటు పడతారేమో అనేభయంతో గడుపుతున్నామని తెలిపారు. ఇక్కడ అడవి ప్రాంతంలో గెస్ట్ హౌస్ లు కట్టి నగరంలో ఉన్న విద్యార్థులకు జల్సా రాయలకు రెంట్లు ఇవ్వడం జరుగుతుందని విమర్శించారు.ఇక్కడికి రాత్రి సమయంలో ఎవరు వస్తారో తెలియదు, ఎవరు పోతారు కూడా తెలవదని గ్రామస్తులు వాబోతున్నారు. రాత్రి మూడు గంటల సమయంలో తాగి అరుపులు డాన్సులు చేస్తూన్నారని. ఇలాంటి సంఘటన జరగకుండా పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఇక్కడికి నిన్న 12 మంది అబ్బాయిలు, నలుగురు అమ్మాయిలు వున్నారని వారందరూ.. నగరంలోని ఎం.వి.ఎస్.ఆర్ కాలేజ్ చెందిన విద్యార్థులు అని తెలిపారు. ఒక అబ్బాయిది పుట్టినరోజు ఉండడం ద్వారా ఇక్కడికి వచ్చి పార్టీ చేసుకుంటున్నారని పోలీసులు తెలిపారు. వారందరికి వార్నింగ్ ఇచ్చామని అన్నారు. ఇబ్రహీంపట్నం పోలీసులు మాట్లాడుతూ.. అరుట్ల హిల్స్ ఘటన పై ఎలాంటి కేసు నమోదు చేయలేదని తెలిపారు. ఓలబతీ కాలేజ్ యువత బర్త్ డే చేసుకున్నారని, అసభ్యకరమైన కార్యకలాపాలు, హుక్కా సేవించిన ఆధారాలు లేవని అన్నారు. రిసార్ట్ కి అనుమతుల పై ఎంక్వైరీ చేస్తున్నామని పోలీసులు తెలిపారుపబ్బుల్లో రాత్రి 10 గంటల తరువాత నో సౌండ్ అంటూ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. గత కొద్దిరోజులుగా పబ్‌లో జరుగుతున్న ఘటనల దృష్యా హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. జూన్ లో అమ్నిసియా పబ్ ఘటన సంచలనంగా మారడంతో.. రంగంలోకి దిగిన పోలీసులు పబ్ లను మైనర్లను పబ్‌లలోకి అనుమతించరాదని, పబ్ లు 10 గంటల తరువాత నడపకూడదని ఆర్డర్ వేసింది. పబ్బులపై ప్రజల నుండి కొన్ని ఫిర్యాదులు వచ్చినందుకే ఈ సమీక్ష నిర్వహించడం జరిగిందని.. నివాసితులకు అసౌకర్యం కలిగించొద్దని చెప్పారు. రాత్రి 10 గంటల తరువాత పబ్‌లు సౌండ్ బంద్ కావడంతో.. యువత వాటర్ ఫాల్స్, నగర సివార్లలో ఎంజాయ్ చేసేందుకు ఇంట్రెస్ట్ చూపుతున్నారు.

# మాట తప్పడం.. మడమ తిప్పటం జగన్‌కు అలవాటు : సీపీఐ కార్యదర్శి



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రజలను మాయమాటలతో మోసం చేసి అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్‌కు మాట తప్పటం.. మడమ తిప్పటం అలవాటుగా మారిందని సీపీఐ ఏపీ కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. ఇవాళ ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్‌లో 25 మంది ఎంపీలను గెలిపిస్తే

మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తానన్న జగన్‌కు 31 మంది ఎంపీలున్నారని అయినా మోదీ వద్ద ఎందుకు చేతు లు ముడుచుకుంటున్నారని ఎద్దేవా చేశారు.రాష్ట్రానికి కేంద్రం చేస్తున్న మోసాన్ని ఎందుకు ప్రశ్నించడంలేదని ఆయన అన్నారు. విభజన హామీలు ఏ ఒక్కటీ అమలు కావడం లేదని ఆరోపించారు. కేంద్రం విశాఖ ఉక్కు కర్మాగారాన్ని విక్రయిస్తుంటే మైనంగా ఎందుకుంటున్నారని ప్రశ్నించారు. పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణం లేదు. రెవెన్యూ లోటు భర్తీ లేదు, విశాఖ రైల్వే జోన్ లేదని అంటూ మండిపడ్డారు.

# టార్గెట్ 175 దిశగా అడుగులు

విజయవాడ, సెప్టెంబర్ 28,టార్గెట్ ? 175 దిశగా అడుగులు వేస్తున్నారు వైఎస్ఆర్‌సీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్. ఇందులో భాగంగా మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు రీజనల్ కో ఆర్డినేటర్లతో సీఎం మరోసారి భేటీ కాబోతున్నారు. గత రెండు సమావేశాల్లో ఎమ్మెల్యేల పనితీరుకి సంబంధించిన నివేదికలు బయటపెట్టారు సీఎం. లేటెస్ట్‌గా పీకే టీమ్ రిపోర్ట్ ఇవ్వడం.. కొంతమంది ఎమ్మెల్యేలకి టికెట్లు ఉండవన్న ప్రచారంతో ఈ భేటీ ఇంట్రెస్టింగ్‌గా మారింది. అలాగే 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంపై కూడా ఈ సమావేశంలో చర్చించనున్నారు. 175 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల గ్రాఫ్‌కి సంబంధించిన రిపోర్ట్‌ని పీకే టీమ్ ముఖ్యమంత్రి జగన్‌కు అందించింది. ఈ నివేదికపై మంత్రులు, ఎమ్మెల్యేలతో చర్చించనున్నారు సీఎం. టోటల్‌గా 175 సీట్లు గెలిచేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేయనున్నారు జగన్. ఎమ్మెల్యేల పనితీరుపై గడప గడపకు మన ప్రభుత్వంలో అందిన ఫీడ్‌బ్యాక్‌ను సీఎం కొలమానంగా తీసుకుంటున్నారనే టాక్ వినిపిస్తోంది. భవిష్యత్‌లో వాటి ఆధారంగానే టికెట్లను కేటాయించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే అందుబాటులో ఉంటున్నారా? సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నారా? సంక్షేమ పథకాల అమలు.. ప్రభుత్వ ఉద్దేశం ఎంత మేర నెరవేరుతోందన్న అభిప్రాయాలను సీఎం తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. నెగెటివ్ ఫీడ్ బ్యాక్ అందిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జిలకు కొత్త బాధ్యతలను అప్పగించే అవకాశం ఉందని సమాచారం.వచ్చే సార్వత్రిక ఎన్నికల్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగన్.. రాజకీయంగా కీలక అడుగులు వేస్తున్నారు. అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోబోతున్నారు. అన్ని స్థానాల్లో గెలవాలని లక్ష్యంగా పెట్టుకోవడంతో అభ్యర్థుల విషయంలో కసరత్తు మొదలు పెట్టారు. ఇందులో భాగమే ఈ వర్క్‌షాప్ అని తెలుస్తోంది.

# 2 నుంచి 3కు పడిపోయిన ఆదానీ

ముంబై, సెప్టెంబర్ 28, (న్యూస్ పల్స్)భారత వ్యాపార దిగ్గజం గౌతమ్ అదానీ ప్రపంచ కుబేరుల జాబితాలో మూడో స్థానానికి పడిపోయారు. కొన్ని రోజులుగా ట్రేడింగ్ లో ప్రతికూల ధోరణులు అదానీ గ్రూప్ షేర్లపై తీవ్ర ప్రభావం చూపాయి. ఒక్కరోజే అదానీకి రూ.57 వేల కోట్ల నష్టం వచ్చినట్టు తెలుస్తోంది. కాగా ఇటీవలే ఆయన రెండో స్థానానికి ఎగబాకి వ్యాపార ప్రపంచం దృష్టిని తన వైపుకు తిప్పుకున్నారు. కొన్నేళ్లుగా తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తూ వస్తున్న అదానీ కీలక రంగాల్లో తన వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నారు. దీంతో అదే స్థాయిలో అదానీ సంపాదన పెరుగుతూ వచ్చింది. తాజాగా బ్లూమ్ బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ విడుదల చేసిన ప్రపంచ కుబేరుల జాబితాలో గౌతమ్ అదానీ మూడవ స్థానానికి చేరుకున్నారు. 137 బిలియన్ డాలర్ల సంపాదనతో ఫ్రాన్స్ కు చెందిన బెర్నార్డ్ ఆర్నాల్ట్ ను అదాని వెనక్కు నెట్టారు. మొదటి స్థానంలో ఎలన్ మస్క్ 251 బిలియన్ డార్లతో నిలవగా, జెఫ్ బెజోస్ 155 బిలియన్ డాలర్ల సంపాదనతో రెండవ స్థానంలో నిలిచారు. ఇదిలా ఉంటే ఇప్పటి వరకు బ్లూమ్ బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ లో ఒక ఆసియా వ్యక్తి మొదటి మూడు స్థానాల్లోకి ప్రవేశించడం ఇదే మొదటి సారి. గతంలో ముకేష్ అంబానీ, చైనాకు చెందిన జాక్ మా కుబేరుల జాబితాలో తొలి ఐదు స్థానాలకు చేరుకున్నప్పటికీ మూడవ స్థానానికి చేరుకోలేక పోయారు.అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్, ఫ్రాన్స్‌కు చెందిన బెర్నార్డ్ ఆర్నాల్ట్‌ను వెనక్కి నెట్టి అదానీ రెండో స్థానానికి ఎగబాకారు. ఈ స్థాయికి చేరిన తొలి భారత, ఆసియా వ్యక్తి అదానీయే. ఫోర్బ్స్ వివరాల ప్రకారం అదానీ గ్రూప్ షేర్లతో కలిసి ఆయన సంపద 5.5 బిలియన్ డాలర్లు పెరిగింది. 155.7 బిలియన్ డాలర్ల నికర సంపదతో కుబేరుల జాబితాలో రెండో స్థానానికి చేరారు. విలాస వస్తువుల కంపెనీ ఎల్‌వీఎంహెచ్ అధినేత బెర్నార్డ్ ఆర్నాల్ట్ 155.2 బి.డాలర్లతో మూడో స్థానంలో ఉన్నారు. భారత్‌కు చెందిన మరో కుబేరుడు ముకేశ్ అంబానీ ఈ జాబితాలో 92.3 బిలియన్ డాలర్ల సంపదతో 8వ స్థానంలో నిలిచారు.వజ్రాల ట్రేడింగ్ నుంచి కాలేజ్ ఎడ్యుకేషన్ ను మధ్యలోనే ఆపేసిన అదానీ, తొలుత వజ్రాల ట్రేడింగ్ చేశారు. బొగ్గు వ్యాపారిగా మారాకే ఆయన దశ తిరిగింది. బొగ్గు గనులతో ప్రారంభించి.. నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు, సిటీగ్యాస్ పంపిణీ, సిమెంటు తయారీ, డేటా కేంద్రాలు, విద్యుదుత్పత్తి రంగాలకు వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అదానీ తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించి, సంపద విలువను అనూహ్యంగా పెంచుకున్నారు. ఆసియాలోనే అత్యంత సంపన్నుడిగా ఈ ఏడాది ఫిబ్రవరిలో అదానీ నిలిచారు

# రెండో రోజు మంచిరెడ్డి విచారణ

హైదరాబాద్, సెప్టెంబర్ 28, (న్యూస్ పల్స్)రెండో రోజు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఈడీ ముందుకు హాజరయ్యారు. నిన్న మంచిరెడ్డిని 8 గంటలపాటు ఈడీ ప్రశ్నించింది. ఫెమా నిబంధనలు ఉల్లంఘించారని ఆరోపణలపై మంచిరెడ్డిని ఈడీ విచారణ చేపట్టింది. తక్కువ సమయంలో రూ.88 కోట్ల లావాదేవీలు జరిపినట్లు ఈడీ గుర్తించింది. దీంతో మంచి రెడ్డి కిషన్ రెడ్డిని ఈడీ విచారిస్తోంది. మంచిరెడ్డి వాట్సప్ చాట్‌ను రిట్రీవ్ చేసారు అధికారులు. వాట్సప్ చాట్లో జరిగిన లావాదేవీలపై ఆరాతీస్తుంది ఈడీ.నిబంధనలకు విరుద్ధంగా విదేశాలకు నిధులు మళ్లించారన్న ఆరోపణలపై ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని హైదరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు విచారించారు. నిన్న (మంగళవారం) మద్యాహ్నం సమయంలో ఈడీ కార్యాలయానికి వచ్చిన ఆయనను రాత్రి 9 గంటల వరకూ అధికారులు అనేక అంశాలపై ప్రశ్నించారు. అయితే.. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఫెమా నిబంధనలకు విరుద్ధంగా ఆస్ట్రేలియా, సింగపూర్‌లకు నిదులు మళ్లించారన్న ఆరోపణలపైనే మంచిరెడ్డిని ఈడీ అధికారులు విచారిస్తున్నారు. ఈనేపథ్యంలో.. ఒకపక్క ఢిల్లీ మద్యం ముడుపుల వ్యవహారంలో ఈడీ అధికారులు వరుసపెట్టి సోదాలు నిర్వహిస్తుండగా.. తాజాగా రాష్ట్రంలో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేని ఈడీ విచారించడం చర్చనీయాంశంగా మారిందిఓ కేసు విచారణ సందర్భంగా ఓ వ్యక్తిని ఈడీ అధికారులు విచారించగా, మంచిరెడ్డి లావాదేవీలకు సంబంధించిన పలు వివరాలు ఈడీకి తెలిశాయి. అతి తక్కువ సమయంలోనే మంచిరెడ్డి దాదాపుగా రూ.88 కోట్లకు పైగా లావాదేవీలు జరపారని, అది కూడా శ్రీలంక, బంగ్లాదేశ్, థాయ్‌ల్యాండ్ తదితర దేశాల్లో ఆయన ఈ లావాదేవీలు జరిపినట్లుగా ఈడీ అధికారులు నిర్ధారించారు. అంతేకాకుండా.. ఈ దేశాల్లోని క్యాసినో, గోల్డ్ మైన్లలో మంచిరెడ్డి పెట్టుబడి పెట్టినట్లుగా ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు.

# మత తత్వ పార్టీ బీజేపీని గద్దె దింపాలి







## దేశాన్ని కాపాడుకోవాలి

## ప్రభుత్వ సంస్థల ప్రైవేటుపరం కాకుండా నిలదీయాలి

## -:ఎం.ఎ.గఫూర్‌సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే

కర్నూలు సెప్టెంబరు 28 -: దేశంలో మత తత్వంతో విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజల మధ్య ఐక్యత చీలుస్తున్న బీజేపీని గద్దె దింపాలని,దేశాన్ని బీజేపీ నుండి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని,ప్రభుత్వ సంస్థల ప్రైవేటుపరం కాకుండా నిలదీయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే ఎం.ఎ.గఫూర్ పేర్కొన్నారు. కల్లూరు అర్బన్,చెన్నమ్మ సర్కిల్ ప్రాంతంలో సిపిఎం ఆధ్వర్యంలో దేశ రక్షణ భేరి ముగింపు సందర్భంగా బహిరంగ సభ ఏర్పాటుచేశారు. సభకు నగర కమిటీ సభ్యులు సి హెచ్ సాయిబాబా అధ్యక్షతన వహించారు. కార్యక్రమానికి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే ఎం.ఎ.గఫూర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి,న్యూ సిటీ కార్యవర్గ సభ్యులు గోపాల్, కె.సుధాకరప్ప, కె.ప్రభాకర్,నరసింహులు,సిఐటీయు జిల్లా అధ్యక్షులు పి.ఎస్. రాధాకృష్ణ,శ్రామిక మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు పి.నిర్మల,హాజరయ్యారు.ఈ సందర్బంగా ఎం.ఎ.గఫూర్ మాట్లాడుతూ దేశంలో నల్ల డబ్బు తెచ్చి ప్రజలకు రూ.15 లక్షలు వేస్తానని నమ్మించి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలపై భారాలు వేూపుతూ పెట్రోల్,డీజిల్, గ్యాస్,నిత్యావసర వస్తువులు ధరలు,జి ఎస్ టి పేరుతో ప్రజలను దగా చేశాడని అన్నారు.వీటితో రూ.27 లక్షల కోట్లు ప్రజలపై భారం వేూపాడని చెప్పారు.కరోనా సందర్భంగా ప్రజలు మందులు లేక ఆసుపత్రిలలో మంచాలు, ఆక్సిజన్ అందుబాటులో లేక తీవ్రంగా నష్టపోయారని అన్నారు. పిఎం కేర్ ఫండ్స్ తో లక్షల కోట్లు వసూళ్లకు పాల్పడి దోపిడీ చేశాడని పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలో లాక్ డౌన్ కారణంగా లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నట్లు చెప్పారు. అజాదికా అమృత్ మహోత్సవం కార్యక్రమాలు చేయడానికి బీజేపీకి అర్హత లేదన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తామని బహిరంగంగా ప్రకటించడం సిగ్గుచేటన్నారు.ప్రతి సంవత్సరం బ్యాంక్ లు కొల్లగొట్టిన బడా బాబులకు లక్షల కోట్లు మాఫీ చేస్తూ ప్రజల నుండి వసూళ్లు చేస్తున్నారని ఆగ్రహం చెందారు.దేశంలో నిరుద్యోగం పెంచిపోషిస్తున్నట్లు చెప్పారు.వీటన్నిటిని ప్రజలు ప్రశ్నంచకుండా మత విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజల మధ్య ఐక్యతకు భంగం కలిగిస్తూ మోడీ పాలనా సాగిస్తున్నాడని పేర్కొన్నారు.భవిష్యత్ లో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపక పోతే దేశం అంధకారంలోకి వెళితుందని చెప్పారు.మరో వైపు రాష్ట్రంలో బాబు, జగన్,పవన్ లు మోడీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ రాష్ట్ర భవిష్యత్ ను తాకట్టు పెడుతున్నారని చెప్పారు. కర్నూలు జిల్లాలో ప్రాజెక్టు లు,పరిశ్రమలు ఏర్పాటుచేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని చెప్పారు. కేసులు,రాజకీయ స్వార్ధం కోసం బాబు,జగన్,పవన్ లు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర కమిటీ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అమలు కానీ హామీలతో మోడీ గద్దె ఎక్కాడని అన్నారు.ప్రజల ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తానని చెప్పిన మోడీ ఆదాని,అంబానీ ఖాతాల్లో జమ చేస్తున్నాడని అన్నారు.ప్రజల సొమ్ముతో మోడీ పాలనలో ఆదాని, అంబానీల ఆస్తులు ప్రపంచ కుబేరుల్లో ఒకరుగా ఎదిగారని చెప్పారు.ప్రజలు ఇప్పటికైనా చైతన్యం కావాలని,రాబోయే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని ఇంటి దారి పట్టించాలని పిలుపునిచ్చారు.సభలో ప్రజానాట్య మండలి కళాకారులు ఆలపించిన ప్రజా గేయాలు ప్రజలను ఆలోచింపచేశాయి.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, జి ఏసు, రామకృష్ణ శేషాద్రి, మహమ్మద్ రఫీ కార్యకర్తలు, మహిళలు, కె దానమ్మ శారదమ్మ ఈశ్వరమ్మ స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# 660 గ్రాముల(66 తులాలు) బంగారం మరియు 1 ఐ ఫోన్ రికవరీ చేసిన కర్నూలు పోలీసులు.



## స్వాధీనం చేసుకున్న బంగారం విలువ సుమారు రూ. 34 లక్షలు.?

## ఒకరు అరెస్టు. బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్,ఇనుప రాడ్ సీజ్. ?

## 3 సంవత్సరాలు గా కల్లు గప్పి దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడు. ?

## తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసిన నిందితుడు. ?

## మొత్తం 28 కేసులలో ముద్దాయి.



కర్నూలు :చాక చక్యంగా నిందితుడిని అరెస్టు చేసి, బంగారం రికవరీ చేసిన కర్నూలు తాలుకా పోలీసులను అభినందించిన ... కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ సిద్దార్థ కౌశల్ ఐపియస్ .కర్నూలు, నంద్యాల జిల్లాలలో తాళం వేసిన ఇళ్ళల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ఒకరిని అరెస్టు చేసి, 660 గ్రాముల బంగారం రికవరీ చేసిన వివరాలను జిల్లా పోలీసు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ సిద్దార్థ కౌశల్ ఐపియస్ గారు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి వెల్లడించారు.ఈ సంధర్బంగా మిడియా తో మాట్లాడారు. కర్నూలు పట్టణంలో నేరాల పై ప్రత్యేక దృషి సారించి నిఘా ఏర్పాటు చేశామన్నారు. ప్రత్యేక క్రైమ్ టీం లను ఏర్పాటు చేసి రాత్రి గస్తీ ని పెంచామన్నారు. తాళం వేసిన ఇళ్ళల్లో దొంగతనాలను పాల్పడుతున్న అలవాటు పడిన నేరస్తుడుని కర్నూలు తాలుకా పట్టణ పోలీసులు అరెస్టు చేశారన్నారు. 28 కేసులలో నిందితుడుగా ఉన్నారన్నారు. 2020 సంవత్సం నుండి మోటర్ సైకిల్ పై తిరుగుతూ తాళం వేసిన ఇళ్ళను లక్ష్యంగా ఎంచుకుని దొంగతనాలకు పాల్పడుతున్నాడన్నారు.2 నెలల నుండి క్రైమ్ టీం బాగా వర్కౌట్ చేసి నిందితుడిని పట్టుకున్నారన్నారు. 28 కేసులను చేధించారన్నారు.ప్రజల విలువైన ఆస్తిని, దొంగలించబడిన సొత్తును రికవరి చేస్తున్నామన్నారు. సిసి కెమెరాల పై స్పెషల్ డ్రైవ్ పెంచుతామన్నారు. ఇళ్ళకు తాళం వేసి దూర ప్రయాణాలకు వెళ్ళినప్పుడు విలువైన బంగారం వంటి ఆస్తి ని బ్యాంకులలో గాని, తెలిసిన ఇళ్ళల్లో గాని భద్రత పరుచుకోవాలన్నారు . ఏక్కడైనా సమస్యలు ఉంటే డయల్ 100 కు సమాచారం అందించాలన్నారు. నిందితుడు... 1 ) షేక్ నురూల్లా ( వయస్సు 24), తలముడిపి గ్రామం, మిడ్తూరు మండంల, నంద్యాల జిల్లా. ఈ నిందితుడిని ఈ రోజు రిమాండు చేస్తున్నామన్నారు. ఇతని పై కర్నూలు తాలుకా లో ? 18 కేసులు, కర్నూలు టు టౌన్ లో - 2 కేసులు, కర్నూలు త్రీ టౌన్ లో ? 1 కేసు, కర్నూలు ఫోర్త్ టౌన్ లో ? 3 కేసులు, వెల్దుర్తి పోలీసుస్టేషన్ లో ? 2 కేసులు, నంద్యాల తాలుకా పోలీసుస్టేషన్ లో 2 కేసులు ఉన్నాయన్నారు. నిందితుడుని కర్నూలు మండలము, గార్గేయపురం గ్రామం వద్ద అరెస్టు చేయడమైనది.కర్నూలు పట్టణ డిస్పీ కెవి మహేష్ ని, కర్నూలు తాలూకా సిఐ ఖ.శేషయ్య ,ఎస్సైలు ా.లక్ష్మి నారాయణ, బాల నరసింహులు, ఎఎస్సై ఐ.ఎ.తిమయ్య ఆచారి, హెడ్ కానిస్టేబుళ్ళు ఓ.ఎ.శ్రీనివాసులు, ా.ం ఖాద్రి, కానిస్టేబుళు ృ జ.దేవరాజు, నాగరాజు, బి. కృష్ణ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందజేశారు. ఈ ప్రెస్ మిాట్ లో కర్నూలు డిఎస్పి శ్రీ . కె.వి. మహేశ్, కర్నూలు తాలూకా సిఐ ఖ.శేషయ్య ఉన్నారు.

# టైలరింగ్ రంగంలో మంచి భవిష్యత్తు -: టి.జి భరత్



కర్నూలు సెప్టెంబరు 28 -: మహిళలకు టైలరింగ్ రంగంలో మంచి భవిష్యత్తు ఉంటుందని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. బుధవారం నగరంలోని వడ్డేగేరిలో ఉన్న హెల్పింగ్ హ్యాండ్స్ మైనారిటీ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిజి భరత్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉచితంగా శిక్షణ ఇవ్వడం గొప్ప విషయమని సొసైటీ అధ్యక్షుడు మోయిన్ భాషాను అభినందించారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని టైలరింగ్ రంగంలో రాణించాలని మహిళలకు సూచించారు. వేలు, లక్షల్లో సంపాదించే నైపుణ్యం టైలరింగ్‌లో ఉందన్నారు.

# సందీప్ కిషన్ కోసం అంత బడ్జెటా?



టాలీవుడ్ లో పాన్ ఇండియా సినిమాల పరంపర నానాటికీ పెరిగిపోతోంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నుంచి యంగ్ హీరోల వరకు పాన్ ఇండియా సినిమా అంటున్నారు. తమకున్న మార్కెట్ ని మించి భారీ బడ్జెట్ లతో సినిమాలు ప్లాన్ చేయిస్తున్నారు. ఇప్పటికే చాలా వరకు సినిమాలు పాన్ ఇండియాని టార్గెట్ చేస్తూ సెట్స్ పై వున్నాయి. అందులో కొన్ని స్టార్ హీరోలతో రూపొందుతున్న క్రేజీ ప్రాజెక్ట్ లు వుండగా మరి కొన్ని టైర్ టు హీరోలతో పాటు యంగ్ హీరోల ప్రాజెక్ట్ లు కూడా వుండటం తెలిసిందే.ఇదే పంథాలో సందీప్ కిషన్ కూడా 'మైఖేల్' అంటూ పాన్ ఇండియా ప్రాజెక్ట్ కు శ్రీకారం చుట్టాడు. రంజిత్ జయకోడి దర్శకత్వం వహిస్తున్నాడు. తమిళ క్రేజీ స్టార్ విజయ్ సేతుపతి కీలక పాత్రలో కనిపించనున్న ఈ మూవీని భరత్ చౌదరి పుస్కూర్ రామ్మోహన్ రావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ దశలో వుంది. దివ్యాంన్ష కౌశిక్ హీరోయిన్ గా నటిస్తుండగా కీలక పాత్రల్లో గౌతమ్ మీనన్ వరలక్ష్మి శరత్ కుమార్ నటిస్తున్నారు.మేలో ఈ మూవీ ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ ని రిలీజ్ చేశారు. 'గాడ్ ఓన్లీ ఫర్గీవ్స్' (దేవుడు మాత్రమే క్షమిస్తాడు' అంటూ సందీప్ కిషన్ సిక్స్ ప్యాక్ బాడీతో విడుదల చేసిన మోషన్ పోస్ట్ ఆకట్టుకుంది.'రక్తం స్వేదం లక్ష్యం.. మైఖేల్ ఫస్ట్ లుక్ ఇదిగో అంటూ సందీప్ కిషన్ షేర్ చేసిన ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ సినిమాపై అంచనాల్ని పెంచేసింది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్న ఈ మూవీపై తాజాగా ఓ ఆసక్తికరమైన వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది.సందీప్ కిషన్ సినిమా బడ్జెట్ 8 టు 10 క్రోర్స్ ఆపైన అంతే. అయితే పాన్ ఇండియా మూవీగా రూపొందుతున్న 'మైఖేల్' కోసం అంతకు మించి ఖర్చు చేస్తున్నారట. ఇప్పటికే ఈ మూవీ బడ్జెట్ రూ. 35 కోట్లు దాటిందని తెలుస్తోంది. ఇదే సందీప్ కిషన్ కెరీర్ లో హయ్యెస్ట్ బడ్జెట్. అయితే ఇది సినిమా పూర్తయ్యే నాటికి మరింతగా పెరిగే అవకాశం వుందని తెలుస్తోంది.ఓవర్ బడ్జెట్ అయ్యే ప్రమాదం వుందని ఇండస్ట్రీ వర్గాలు హెచ్చరిస్తున్నాయట. సందీప్ కిషన్ మార్కెట్ స్థాయిని మించి ఈ రేంజ్ లో ఖర్చు చేయడం ఏమంత శ్రేయస్కరం కాదని ఇప్పటికైనా నిర్మాతలు జాగ్రత్త పడితే మంచిదని కొంత మంది సలహా ఇస్తున్నారట.

# నెట్ ఫ్లిక్స్ కు దక్షిణాదిపై ప్రేమ పెరిగినట్టుందే!

ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ సౌత్ కంటెంట్ పై ఫోకస్ పెడుతోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. గతంలో చాలా వరకు హిందీ కంటెంట్ నే నమ్ముకున్న నెట్ ఫ్లిక్స్ 'ఖీఖీఖీ' ప్రభావంతో సౌత్ కంటెంట్ పై మునుపెన్నడూ లేని విధంగా ఫోకస్ పెట్టినట్టుగా తెలుస్తోంది. దానికి నిదర్శనం త్వరలో రిలీజ్ కు రెడీ అవుతున్న భారీ సినిమాల ఓటీటీ హక్కుల్ని ఫ్యాన్సీ రేట్లకు సొంతం చేసుకోవడమే అని తెలుస్తోంది.'ఖీఖీఖీ'తో దక్షిణాది ప్రేక్షకుల్ని




మరింతగా ఆకర్షించి ఆకట్టుకున్న నెట్ ఫ్లిక్స్ రానున్న భారీ దక్షిణాది సినిమాల స్ట్రీమింగ్ హక్కుల్ని పోటీపడీ మరీ దక్కించుకుంటుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇప్పటికే ప్రభాస్ నటించిన తొలి మైథలాజికల్ మూవీ 'ఆదిపురుష్' దక్షిణాది భాషలతో పాటు హిందీ వెర్షన్ ఓటీటీ హక్కుల్ని కూడా నెట్ ఫ్లిక్స్ దక్కించుకుంది అంటూ గత కొన్ని రోజులుగా వార్తలు షికారు చేస్తున్నాయి. ఇదిలా వుంటే తాజాగా మరో మూడు దక్షిణాది క్రేజీ సినిమాల స్ట్రీమింగ్ హక్కుల్ని నెట్ ఫ్లిక్స్ భారీ మొత్తానికి దక్కించుకోవడం విశేషం.ఇందులో రెండు సినిమాలు మెగాస్టార్ చిరంజీవికి సంబంధించినవే. మెగాస్టార్ నటిస్తున్న 'గాడ్ ఫాదర్' అక్టోబర్ 5న దసరా సందర్భంగా రిలీజ్ కానున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ కీలక అతిథి పాత్రలో నటించగా లేడీ సూపర్ స్టార్ నయనతార కీలక పాత్రలో నటించింది. అత్యంత భారీ స్థాయిలో రూపొందిన ఈ మూవీ ఓటీటీ స్ట్రీమింగ్ హక్కుల్ని నెట్ ఫ్లిక్స్ రూ. 57 కోట్లకు సొంతం చేసుకుందని వార్తలు వినిపిస్తున్నాయి.అ మూవీతో పాటు చిరు నటిస్తున్న మరో సినిమా 'వాల్తేరు వీరయ్య'. శృతిహాసన్ హీరోయిన్ గా బాబి దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీ ప్రస్తుతం షూటింగ్ దశలో వుంది. అంతే కాకుండా మాస్ మహారాజా రవితేజ కీలక అతిథి పాత్రలో నటిస్తున్నాడు.సంక్రాంతి బరికి రెడీ అవుతున్న ఈ మూవీ ఓటీటీ స్ట్రీమింగ్ హక్కుల్ని కూడా నెట్ ఫ్లిక్స్ రూ. 50 కోట్లకు దక్కించుకుందని తెలిసింది. ఇలా ఒకే సారి ఒకే హీరోకు సబంధించిన రెండు సినిమాలకు ఈ స్థాయిలో రేట్ పలకడం విశేషం అని చెబుతున్నారు.చియాన్ విక్రమ్ హీరోగా పా. రంజిత్ డైరెక్షన్ లోభారీ పీరియాడికల్ ప్రాజెక్ట్ ని స్టూడియో గ్రీన్ అధినేత కె.ఇ. జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. స్వాంత్ర్యానికి పూర్వం కేజీఎఫ్ నేపథ్యంలో సాగే కథగా ఈ మూవీని తెరపైకి తీసుకొస్తున్నారు. దళితులపై ఆ టైమ్ లో జరిగిన మరణ హోమం నేపథ్యంలో యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న మూవీ ఇది.ప్రారంభం నుంచే భారీ అంచనాలు నెలకొనడంతో ఈ ప్రాజెక్ట్ అండర్ ప్రొడక్షన్ లో వుండగానే నెట్ ఫ్లిక్స్ స్ట్రీమింగ్ హక్కుల్ని భారీ మొత్తానికి దక్కించుకుందని తెలిసింది. వరుస పరిణామాలని చూస్తుంటే నెట్ ఫ్లిక్స్ 'ఖీఖీఖీ' తరువాత సౌత్ కంటెంట్ పై ఫోకస్ పెడుతున్నట్టుగా స్పష్టమవుతోంది.

# అన్న మాస్.. తమ్ముడు క్లాస్..!



టాలీవుడ్ ప్రొడ్యూసర్ బెల్లంకొండ సురేష్ పెద్ద కొడుకు సాయి శ్రీనివాస్ ఇప్పటికే హీరోగా ఇండస్ట్రీలో అడుగుపెట్టగా.. ఇప్పుడు చిన్న కొడుకు గణేష్ కూడా 'స్వాతిముత్యం' సినిమాతో హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. అయితే బెల్లంకొండ బ్రదర్స్ ఇద్దరు కూడా కథల ఎంపికలో వేర్వేరు మార్గాల్లో వెళు ండటం గమనార్హం.'అల్లుడు శీను' సినిమాతో హీరోగా పరిచయమైన బెల్లంకొండ సాయి శ్రీనివాస్.. కెరీర్ ప్రారంభం నుంచి కూడా యాక్షన్ - మాస్ మసాలా సినిమాలతో మాస్ ఆడియన్స్ కి దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నాడు. అలాంటి కథలనే ఎంచుకుంటున్నారు. కానీ అతని తమ్ముడు గణేష్ మాత్రం అన్న కు పూర్తి వ్యతిరేకంగా సినిమాలు ప్లాన్ చేసుకుంటున్నాడని తెలుస్తోంది.బెల్లంకొండ గణేష్ హీరోగా లాంచ్ అవుతున్న చిత్రం "స్వాతిముత్యం". సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో రూపొందిన ఈ సినిమాతో లక్ష్మణ్ కె. కృష్ణ దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నాడు. ఇప్పటి వరకూ విడుదలైన ప్రమోషనల్ కంటెంట్.. ఇదొక వినోదభరితమైన ఈ కుటుంబ కథా చిత్రమని హామీ ఇచ్చాయి.అలానే ఇటీవల వచ్చిన థియేట్రికల్ ట్రైలర్ కు ఫిల్మ్ సర్కిల్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. సూర్య దేవర నాగవంశీ నిర్మించిన ఈ చిత్రంలో వర్ష బొల్లమ్మ హీరోయిన్ గా నటించింది. దసరా కానుకగా అక్టోబర్ 5వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.నిజానికి దర్శకుడు లక్ష్మణ్ 'స్వాతిముత్యం' కంటే ముందు ఓ మాస్ యాక్షన్ కథను గణేష్ కు నెరేట్ చేసాడు. అయితే బెల్లంకొండ బ్రదర్ మాత్రం రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ తరహా సబ్జెక్ట్ కావాలని అడగడంతో.. ఈ ప్రాజెక్ట్ సెట్ అయింది. ఈ విషయాన్ని డైరెక్టర్ స్వయంగా వెల్లడించారు.'స్వాతిముత్యం' తర్వాత గణేష్ 'నేను స్టూడెంట్ సర్!' అనే సినిమాతో రాబోతున్నాడు. రాఖీ ఉప్పలపాటి దర్శకత్వం వహిస్తున్న ఎస్ చిత్రాన్ని ఎస్వీ2 ఎంటర్టైన్మెంట్ బ్యానర్ లో రూపొందిస్తున్నారు. దర్శకుడు కృష్ణ చైతన్య ఈ చిత్రానికి కథ అందించాడు. ఇది డిఫరెంట్ కాన్సెప్ట్ తో కూడిన సినిమా. ఇలా గణేష్ బ్యాక్ టూ బ్యాక్ రెండు సినిమాలతో క్లాస్ ఆడియన్స్ ను టార్గెట్ చేస్తున్నాడు.మరోవైపు అతని సోదరుడు బెల్లంకొండ శ్రీనివాస్ మాత్రం మాస్ బాటలో పయనిస్తున్నాడు.

# కేరళలో రోహిత్ క్రేజ్ మామూలుగా లేదు! ఫొటో వైరల్



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మపై కేరళవాసులు అభిమానం చాటుకున్నారు. హిట్‌మ్యాన్ తమ రాష్ట్రానికి వచ్చిన నేపథ్యంలో భారీ కటౌట్ ఏర్పాటు చేశారు.భారత కెప్టెన్‌కు ఘన స్వాగతం పలికారు. కాగా దక్షిణాఫ్రికాతో మూడు మ్యాచ్‌ల సిరీస్ ఆరంభంలో భాగంగా ఇరు జట్లు తిరువనంతపురంలోని గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా తలపడబోతున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే భారత్, ప్రొటీస్ జట్లు అక్కడికి చేరుకున్నాయి.ఈ నేపథ్యంలో ఆల్ కేరళ రోహిత్ శర్మ ఫ్యాన్స్ అసోసియేషన్ భారీ కటౌట్ ఏర్పాటు చేసింది. ఇందుకు సంబంధించిన ఫొటోను ట్విటర్‌లో షేర్ చేస్తూ.. దైవభూమి హిట్‌మ్యాన్‌కు స్వాగతం పలుకుతోంది అని పేర్కొంది. ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఇదిలా ఉంటే.. స్థానిక బ్యాటర్ సంజూ శాంసన్‌కు టీ20 వరల్డ్‌కప్-2022 జట్టులో చోటు దక్కని నేపథ్యంలో టీమిండియా మేనేజ్‌మెంట్, కెప్టెన్ రోహిత్ శర్మపై అతడి ఫ్యాన్స్ ఫైర్ అయిన విషయం తెలిసిందే. ప్రతిభ ఉన్నా సంజూకు ఎందుకు అవకాశం ఇవ్వడం లేదంటూ ప్రశ్నిస్తూ.. బుధవారం నాటి మ్యాచ్ సందర్భంగా నిరసన తెలియజేసేందుకు సిద్ధమయ్యారంటూ వార్తలు వెలువడ్డాయి.అదే సమయంలో రోహిత్‌పై అభిమానం కురిపిస్తూ ఏర్పాటు చేసిన కటౌట్ నెటిజన్లను ఆకర్షిస్తోంది. ఇక విరాట్ కోహ్లి కటౌట్లు కూడా కేరళలో దర్శనమిస్తున్నాయి. కాగా దక్షిణాఫ్రికాతో సిరీస్‌లోనూ సంజూకు జట్టులో స్థానం దక్కలేదు. అయితే, న్యూజిలాండ్-ఏ జట్టుతో స్వదేశంలో జరిగిన అనధికారిక వన్డే సిరీస్‌కు సారథిగా వ్యవహరించాడు ఈ కేరళ బ్యాటర్.చెన్నై వేదికగా మంగళవారం జరిగిన మూడో వన్డేలో అర్ధ శతకంతో మెరిసి.. జట్టు విజయంలో తన వంతు పాత్ర పోషించాడు. సంజూ సారథ్యంలో భారత- ఏ జట్టు కివీస్‌ను క్లీన్‌స్వీప్ చేయడం విశేషం.

## అతడు లేని జట్టు బలహీనం.. టీమిండియా ఓడిపోతుంది: భారత మాజీ క్రికెటర్

దక్షిణాఫ్రికాతో టీమిండియా టీ20 సిరీస్ ఆరంభం నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్, కామెంటేటర్ ఆకాశ్ చోప్రా కీలక వ్యాఖ్యలు చేశాడు.ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా జట్టులో లేకపోవడం తీరని లోటు అని.. తొలి మ్యాచ్‌లో రోహిత్ సేనకు పరాజయం తప్పదని జోస్యం చెప్పాడు. ఎయిడెన్ మార్క్రమ్, క్వింటన్ డికాక్ చేరికతో దక్షిణాఫ్రికా జట్టు పటిష్టంగా కనిపిస్తోందని.. మొదటి టీ20లో బవుమా బృందం విజయం సాధిస్తుందని అంచనా వేశాడు.కాగా మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా కేరళలోని తిరువనంతపురం వేదికగా బుధవారం(సెప్టెంబరు 28) భారత్- సౌతాఫ్రికా మధ్య తొలి టీ20 జరుగనుంది. ఈ క్రమంలో ఇప్పటికే ఇరు జట్లు అక్కడికి చేరుకున్నాయి. ఇక టీ20 ప్రపంచకప్-2022 టోర్నీకి సమయం ఆసన్నమవుతున్న వేళ ఆస్ట్రేలియాతో సిరీస్‌లో అదరగొట్టిన స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాకు.. పేసర్ భువనేశ్వర్ కుమార్‌కు సెలక్టర్లు విశ్రాంతినిచ్చారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**